# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 04 ఫిబ్రవరి 2023


## ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు



**కలికిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు స్మగ్లర్లను శుక్ర వారం అరెస్టు చేసి వారి వద్దనుంచి రూ. 7.13లక్షలు విలువ చేసే దుంగలు, కారు, సెల్‌పోన్లు, ఒ ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని స్మగ్లర్లపై కేసు నమోదు చేసి నట్లు ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. కలికిర-కలకడ రోడ్డు మార్గంలో శుక్రవారం సాయంత్రం జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు వాహనాల తనిఖీల్లో తమిళనాడులోని తిరుమన్నామలై జిల్లాకు చెందిన ఎర్రచందనం స్మగ్లర్లు మణిబాబు, కుమార్, బి.బుక్కమరాజు సుండిపల్లి సమీపంలో ఉన్న శేషాచలం అడవుల్లోని ఎర్రచందనం దుంగలు తీసుకొని కారు, ద్విచక్ర వాహనంలో కలకడ వైపునుంచి కలికిరి వైపు వస్తుండడం జరిగింది. తనిఖీల్లో భాగంగా వాహనాలు ఆపగా కారు, ద్విచక్రవాహనం నిలపకుండా అతివేగంగా పోవడం దాన్ని పోలీసులు వెంబండించడంతో వాహనాలు అక్కడే నిలిపి పారిపోవడం జరిగింది. కారులో 10మంది స్మగ్లర్లు ఉండగా ముగ్గురిని పోలీసులు పట్టుకొన్నారు. దాడుల్లో సిఐ నాగేంద్ర, ఏఎస్ఐలు మదుసూదనా చారి, మహబూబ్‌బాషా, హెడ్‌కాని స్టేబుల్ రాజేంద్రప్రసాద్, మనోహర్, రఫి, కానిస్టేబుల్స్ వెంకటసిద్దు, సుబ్రమణ్యం, అమరనాథ్ పాల్గొన్నారు.

## 38.4 కోట్లతో రక్షణ గోడ



**రైల్వేకోడూరు రూరల , ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలోని శాంతినగర్, ధర్మాపురం, సిద్ధేశ్వర థియేటర్ వెనుక భాగంలో పూర్తిస్థాయిలో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని, వీటిని త్వరగా తొలగించకుంటే కఠిన చర్యలు తీసుకొంటామని ఇరిగేషన్ డిఇ చెంగల్‌రాయుడు అన్నారు. శుక్రవారం ఆయన గుంజన ఏటి ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎక్కువగా ఆక్రమణకు గురైన సిద్ధేశ్వర థియేటర్ వెనుకభాగంలో ఆయన మార్కింగ్ వేశారు. త్వరలోనే ఈ రక్షణగోడ 38.4 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్నదని, నరసరాంపేట నుండి ధర్మాపురం వరకు భారీగా ఏటి పరివాహక ప్రాంతాలను కొంతమంది కబ్జా చేసి ఉన్నారని, ఆక్రమణలు తొలగించకుంటే నోటీసులు రెవెన్యూ ద్వారా పంపించి అటువంటివారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని చెంగల్‌రాయుడు హెచ్చరించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రెండున్నర కిలోమీటరు ఉన్న ఏటిపరివాహక ప్రాంతాల్లో ఇటీవల భారీ వర్షాలకు కొన్ని ఇళ్లు కొట్టుకునిపోయిన విషయాన్ని రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రక్షణ గోడను టెండరు ద్వారా ఏర్పాటు చేసి త్వరలోనే నిర్మాణాలను చేపడతామని అన్నారు. ఈ ప్రాంతాల్లో ఆక్రమణలు విషయాన్ని స్థానిక రెవెన్యూ సిబ్బందితో చర్చించి ఆక్రమణలదారులపై చర్యలు తీసుకొంటామని డిఇ చెంగల్‌రాయుడు అన్నారు.

# ప్రపంచ దేశాల్లో ఆంధ్రరాష్ట్ర విద్యాకీర్తి పతాకాలు

### విదేశీ విద్యా దీవెనతో.. పేద విద్యార్థులకు విదేశీ విద్య - జాయింట్ కలెక్టర్ సాయికాంత వర్మ

**కడప ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "జగనన్న విదేశీ విద్యా దీవెన"తో.. పేద విద్యార్థులకు విదేశీ విద్య అందడంతో పాటు. ఆంధ్ర రాష్ట్ర విద్యాకీర్తి పతాకాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించనున్నాయని జేసీ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా "జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకాన్ని లాంఛనంగా ప్రారంభి లబ్ది మొత్తాన్ని విద్యార్థుల ఖాతాల్లో జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కాలెక్టరేట్ విసి హాలు నుండి.. జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ తోపాటు సగర ఉప్పర కార్పొరేషన్ చైర్ పర్సన్ రమణమ్మ, డిఆర్వో గంగాధర గౌడ్, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జయప్రకాష్, ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ ఈడీ డా.హెచ్ వెంకట సుబ్బయ్య, బీసీ కార్పొరేషన్ ఈడి డా. వి.బ్రహ్మయ్యలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. జిల్లాకు సంబంధించి అర్హులైన 12 మంది విద్యార్థులలో.. మొదటి విడతగా.. 5 మంది విద్యార్థులకు మంజూరైన "జగనన్న విదేశీ విద్యా దీవెన" లబ్ది మొత్తం రూ.63,03,638ల మెగా చెక్కును.. విద్యార్థులు, వారి తల్లులకు.. గౌరవ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారితో జిల్లా జేసీ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్సుమెంటు పథకాన్ని విదేశీ విద్యకు కూడా అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. నిరుపేద విద్యార్థులకు సైతం.. విదేశాల్లో ఉన్నత స్థాయి చదువులను చదివే అవకాశం ప్రభుత్వం కల్పించినందుకు... లబ్ది పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుకుంటున్నామన్నారు. విదేశాల్లో పిజి స్థాయి ఉన్నత విద్యను అభ్యసించేందుకు పేద విద్యార్థులకు ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం కల్పిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విదేశీ విద్య దీవెన సాయం అందుకుని చదువుపై ఏకాగ్రతతో భవిష్య లక్ష్యం వైపు అడుగులేయాని జేసీ ఆకాంక్షించారు. విద్యారంగానికి సమున్నత స్థానాన్ని, ప్రధాన్యతనిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేద విద్యార్థుల సంక్షేమానికి విప్లవాత్మమైన మార్పులను కూడా చేపట్టారన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వం 2022-23 విద్యా సంవత్సరం నుంచి "జగనన్న విదేశీ విద్యాదీవెన" పథకాన్ని లాంచనంగా ప్రారంభించి... విదేశాల్లో ఉన్నత విద్య అవకాశం కల్పించిందన్నారు. ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు వైద్య విద్యతో పాటు ఎంఎస్సీ, ఎంటెక్ తదితర ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ విద్యను అభ్యసించేందుకు గాను ప్రపంచంలో గుర్తింపు పొందిన ప్రముఖమైన 200 యూనివర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థులకు అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాకు చెందిన విద్యార్థులు వారికి ఇష్టమైన యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొంది ఉండాలని తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి రూ. 8 లక్షల లోపు కలిగిన విద్యార్థులు జగనన్న విదేశీ విద్యాదీవెనకు దరఖాస్తు చేసుకోవాలని.. అలా వచ్చిన దరఖాస్తులను విజయవాడలో అత్యున్నత అధికారులతో కూడిన కమిటీ సభ్యులు పరిశీలిస్తారన్నారు. నిబంధనల ప్రకారం అర్హులను ఎంపిక చేస్తారని, ఎంపికైన వారికి ప్రభుత్వం ఒక ఏడాదికి ఒక విద్యార్థికి రూ.70 లక్షల వరకు నాలుగు విడతలుగా నిధులను విడుదల చేస్తుందన్నారు. ఈ పథకానికి జిల్లా నుంచి మొత్తం 32 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఓసి వర్గానికి చెందిన వారు ఏడుగురు, ముగ్గురు ఈబీసీ, ఒకరు మైనార్టీ, ఒకరు ఎస్సీ వర్గానికి చెందిన వారు కలిపి మొత్తం 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి విద్యా సంబంధిత సంక్షేమ పథకాల ఫలాలు అందలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి. లక్ష్యం అని.. "జగనన్న విదేశీ విద్యా దీవెన" లబ్ధి పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు ఎదురయితే... సంబంధిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి గానీ, లేదా రాష్ట్ర ప్రభుత్వ కాల్ సెంటర్ నెంబర్ 1902కు కాల్ చేయవచ్చన్నారు.





## ప్రభుత్వ అసైన్మెంట్ భూములు గుర్తింపు ప్రక్రియ పూర్తి చేసి త్వరగా ప్రపోజల్ పంపించండి

-అంగన్‌వాడీ నిర్మాణానికి స్థల కేటాయింపు వేగవంతం చేయండి

-రిసర్వే మాడ్యూల్స్ అన్ని పక్కాగా పూర్తి చేయాలి

-శాశ్వత భూ హక్కు పత్రాలు..... రైతులు ఈకేవైసి నమోదు పెండింగ్ లేకుండా పూర్తి చేయించండి

-జగనన్న కాలనీ లేఅవుట్ ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

-ఆర్‌డివోలు, తహాశీల్దార్‌లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్



**రాయచోటి, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త**

ప్రభుత్వ అసైన్‌మెంట్ భూమలును గుర్తింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్వరగా ప్రపోజల్ పంపించాలని తహాశీల్దార్‌లను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ భవన నిర్మాణానికి స్థలం చూపించడంలో నిర్లక్ష్యం చేయకుండా త్వరగా కేటాయించి వచ్చే వారం నాటికి గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అసైన్‌మెంట్ సంబందించి ఇప్పటివరకు ఎంత భూమిని గుర్తించారు, ఇంకెంత గుర్తించాల్సి ఉంది అనే అంశాలపై కలెక్టర్ సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. రీ సర్వే అంశలో భాగంగా గ్రామాలలో మాడ్యూల్స్ అన్ని పక్కాగా పూర్తిగా చేయాలని చెప్పారు. శాశ్వత భూ హక్కు పత్రాలు, పాసుబుక్‌లను అందుకున్న రైతులు ఈకెవైసీ నమోదు పెండింగ్ లేకుండా పూర్తి చేయించాలన్నారు. భూ హక్కు పత్రాలు ఈకెవైసి 7750 కంప్లీట్ చేశారని, ఇంకా 2003 ఈకెవైసి చేయాల్సి ఉందని, తహాశీల్దార్‌లు సీరియస్‌గా తీసుకుని పూర్తి చేయాలన్నారు. వచ్చేవారంనాటికి ఎట్టి పరిస్థితులలో కూడా 22ఎ లేయర్ పెండింగ్ ఉండకూడదన్నారు. సోమవారం నాటికల్లా ఇంటి పట్టాలు పొందిన లబ్దిదారులు ఈకెవైసి పూర్తి చేయించాలన్నారు. 90 రోజుల ఇళ్ల దరఖాస్తులను అర్హులైన వారికి ఇంటి పట్టా మంజూరుతో పాటు ప్లాట్ అలాట్ చేయాలన్నారు. త్వరలో జరగబోయే గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి పోలింగ్ స్టేషన్ ప్రపోజల్ మంగళవారంకల్లా పంపించాలని తహశీలా ్దర్‌లను ఆదేశించారు. ఫారం 7 సంబందించి 2287, ఫారం 8 సంబందించి 848 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. జిల్లాలో 6బి 77 శాతం పూర్తి చేశారని, సోమవారం నాటికి 85 శాతం చేరుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియపై నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు తహాశీల్దార్‌లు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాజంపేట సబ్‌కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, డిఆర్‌వో సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్‌డివోలు రంగస్వామి, మురళీ, సర్వేఅండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, తహాశీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో అంచలంచెలుగా అభివృద్ధి చెందాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి - ఆత్మీయంగా ఆత్మీయ సన్మాన సభ

### కలెక్లర్, ఎస్పీ, కడప కమీషనర్ల హాజరు

**ముద్దనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలు, అన్ని విధాలుగా ఆదర్శవంతంగా భివృద్ధి చెందుతున్నాయని, ఈ పరిస్థితుల్లో ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదివి, అంచలంచెలుగా అభివృద్ధి కావాలన్న ఆకాంక్షను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి వ్యక్తం చేశారు.శుక్రవారం మధ్యాహ్నం ఆయన ముద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఆత్మీయ సన్మాన సభకు హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డితో పాటు, జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్పీ అన్బురాజన్, కడప నగరపాలక మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, ఆర్డీవో శ్రీనివాసులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇక్కడి విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రపంచంతో పోటీపడే విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీర్చిదిద్దుతున్నారని, విద్యార్థులు బాగా చదువుకొని అంచలంచలుగా అభివృద్ధి కావాలన్నారు.విద్యార్థుల చదువు కోసం 600 కోట్ల రూపాయలను వెచ్చించి ట్యాబ్లను అందివ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి, అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యను అభ్యసించడం జరుగుతుందన్నారు.ఈ పాఠశాల పూర్వ విద్యార్థిగా పాఠశాల అభివృద్ధికి గతంలో నిధులను మంజూరు చేసి అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి తాను విద్యార్థిగా ఇక్కడ విద్యను అభ్యసించే కాలంనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ తాను చదువుకున్న తరగతి గదులను అలాగే ఆయా తరగతి గదులలో తాను కూర్చున్న స్థలాలను జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు చూపించి సంతోషించారు.





**ఆదర్శమూర్తి జవహర్ రెడ్డి :కలెక్టర్ విజయరామరాజు**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆదర్శ మూర్తి అని, ఆయన దగ్గర బాధ్యతలను నిర్వహించాలంటే అదృష్టం ఉండాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు అభినందించారు.గతంలో ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా జవహర్ రెడ్డి ఉన్నప్పుడు తాను ఆయన వద్ద విధులను నిర్వచించానని ఇలాంటి అధికారి వద్ద జీవితంలో ఒక్కసారి బాధ్యతలు నిర్వహించిన ఎంతో నేర్చుకోవచ్చు అన్నారు.ఆయన ఆదర్శమూర్తి అని అన్నారు.

**ఆత్మీయంగా ఆత్మీయ సన్మాన సభ :**

ముద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి అయిన జవహర్ రెడ్డి ఆత్మీయ సన్మాన సభ అత్యంత ఆత్మీయంగా జరిగింది.పలువురు ఆయనను ఆత్మీయంగా సన్మానించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని ముద్దనూరు వాసులు, ప్రేమానురాగాలతో ఆహ్వానం పలికి, ఘనంగా స్వాగతం పలికారు. వందలాదిమంది విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు, ఒక్కసారిగా లేచి ఘనంగా స్వాగతం పలికారు. ఘనమైన స్వాగతంతో ఆయన ముద్దనూరు ఉన్నత పాఠశాలలోనికి ప్రవేశించారు.

## రైతుబజార్ ఏర్పాటుతో దళారీ వ్యవస్థకు చెక్

-రైతు బజార్ పున:ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి టౌన్. ఫిబ్రవరి03**

**ప్రభాతవార్త :**



రైతులు కొనుగోలుదారులకు లాభదాయకంగా ఉండేటా వైఎస్సార్ రైతు బజార్‌ను అభివృద్ధి చేస్తామని వైఎస్సార్‌సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ సమీపంలో రూ.1కోటి నిధులతో నిర్మించిన వైఎస్సార్ రైతు బజార్ పున : ప్రారంభంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. రైతుల అంగళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు వినియోగదారుల మద్య దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ప్రభుత్వం వైఎస్సార్ రైతు జబార్లను ఏర్పాటు చేసిందన్నారు. ఈ క్రమంలోనే ఆరు నెలల క్రితం రాయచోటిలో వైఎస్సార్ రైతు బజార్‌ను ప్రారంభంచడం జరిగిందని, రైతులు అవగాహనతో నేడు పూర్తి స్థాయిలోకి రావడం హర్షదాయకమన్నారు. మొదటి రోజు పెద్ద ఎత్తున కొనుగోలుదారులు వచ్చేలా మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు చేసిన కృషి అభినందనీయమన్నారు. రాయచోటి ప్రాంత రైతులకు వ్యాపారంలో అండగాను, కూరగాయల కొనుగొలుదారులకు అనువైన ధరలతో లభించేలా రాయచోటి పట్టణ నడిబొడ్డున అన్ని హంగులతో వైఎస్సార్ రైతు బజార్ ఏర్పాటులో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేసిన కృషి అభినందనీయమంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. రైతులు పండించిన కూరగాయలు, ఇతర పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్న సదుద్దేశ్యంతో రైతు బజార్ మంజూరకు సిఎం జగన్ దృష్టికి శ్రీకాంత్‌రెడ్డి తీసుకెళ్లి ఒక కోటి నిధులు మంజూరు చేయించడం, త్వరిగతిన రైతు బజార్ నిర్మాణ పనులను పూర్తి చేయించి వినియోగంలోకి తేవడంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేసిన కృషి, చొరవ అభినందనీయం, ప్రశంసనీయమంటూ ప్రజలు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, మార్కెట్ కమిటి చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మదనపల్లి నియోజకవర్గ పరిశీలకులు హబీబుల్లాఖాన్, వైస్ చైర్మన్ తబ్రేజ్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదనమోహన్‌రెడ్డి, జిల్లా వ్యవస్యా సలహా కమిటి సభ్యులు దిన్నెపాడు రవిరాజు, లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాషా, రామాపురం జెడ్‌పిటిసి మాసన వెంకటరమణ, వైస్ ఎంపిపి రవిశంకర్‌రెడ్డి, జాకీర్, జిన్నా షరీఫ్, సుగవాసి శ్యామ్, ఫయాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## వందల ఎకరాల భూములున్నా...

### రాజంపేట కేంద్రియ విద్యాలయానికి అనువైన భూమే దొరకలేదా?

### 17.73 కోట్లతో కేంద్రియ విద్యాలయం నిర్మాణానికి టెండర్లు పూర్తి

### కలెక్టర్ చొరవ చూపితేగాని స్థలం ఖరారు కాదేమో?

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

వందలాది ఎకరాలు భూములున్నా ఓ విద్యాలయం నిర్మించేందుకు అనువైన స్థలం దొరకదా? నెలలతరబడి స్థలాన్ని పరిశీలిస్తారా? ఎంతకాలం ఇలా జాప్యం చేస్తారు? ఈ జాప్యం కారణంగా నిధులు వెనక్కు వెళ్లిపోతే కారణం ఎవరు? ప్రజాప్రతినిధులు పట్టించుకోనే దుస్థితి ఏర్పడింది. జిల్లా కలెక్టర్ గిరీషా ఒకటికి రెండు సార్లు స్థానిక అధికారులను అనువైన స్థలం చూడాలని ఆదేశించారు. 2 స్థలాలను స్వయంగా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించి కూడా వెళ్లారు. అయితే అందులో ఒకటి కోర్టులో ఉండడం, మరొకటి అధికారులకు నచ్చకపోవడంతో మరలా పరిస్థితి మొదటికి వచ్చింది. రాజంపేటలో కేంద్రియ విద్యాలయం నిర్మాణానికి గత బడ్జెట్‌లోనే కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. అయితే భవనాలు నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపినా పాపాన పోలేదు. ప్రస్తుతం జగనన్న లేఅవుట్ వేసిన మిట్టమీదపల్లె పొలంలో కేంద్రియ విద్యాలయానికి కేటాయించిన వివిధ కారణాలతో దానిని నిర్మించలేదు. తర్వాత ఈ స్థలం బదులు కడప - రేణిగుంట ప్రధాన రహదారిలో ఎర్రబల్లె వద్ద గతంలో టిడ్కో ఇళ్లు నిర్మించేందుకు కేటాయించిన స్థలాన్ని ఖరారు చేసి పంపారు. అయితే ఈ స్థలం కేంద్రియ విద్యాలయం భవనానికి అనువుగా ఉండదని, కొండ ప్రాంతం కావడం, చదునుగా లేకపోవడంతో పరిశీలించేందుకు వచ్చిన అధికారులు విముఖత వ్యక్తం చేశారు. అంతకుముందు రాయచోటి రోడ్డులో ఈద్గా భవనం పక్కనే రహదారికి పక్కనే ఉన్న 14 ఎకరాల స్థలాన్ని కూడ అప్పటి ఆర్‌డిఓ కోదండరామిరెడ్డి కలెక్టర్ పరిశీలనకు నివేదిక పంపారు. ఈ రెండింటిని జెసి కడ పరిశీలించి వెళ్లారు. ఆ తర్వాత అవి అటకెక్కాయి. ఇటీవలే ఆర్‌డిఓ కోదండరామిరెడ్డి వివాదాస్పదమైన పోలి సచివాలయం సమీపంలోని భూములను కూడ పరిశీలించారు. అయితే ఇవన్నీ పరిశీలనదశలోనే ఉన్నాయి. ఇప్పటికే కేంద్రియ విద్యాలయం పనులు 17.73 కోట్లతో నిర్మించేందుకు గత యేడాది అక్టోబరు నెలలో టెండర్లు పిలిచారు. టెండర్ల ప్రక్రియ కూడా దాదాపు ముగిసిలింది. 15 నెలల్లోగా ఈ పనులను పూర్తి చేసేందుకు ఎన్‌పిసిసి టెండర్లలో షరతు విధించింది. ఇప్పటికే టెండర్లు ముగిసి 3 నెలలైంది. ఇంకా కేంద్రియ విద్యాలయానికి స్థలం మాత్రం ఖరారు కాలేదు. జిల్లా కలెక్టర్ గిరీషా జోక్యం చేసుకొని అనువైన స్థలం కేటాయించాలని రాజంపేట ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఏళ్లు గడుస్తున్న ఒక కేంద్ర విద్యాసంస్థ నిర్మాణానికి అనువైన స్థలం కేటాయించకపోవడంపై సర్వత్రా విచారం వ్యక్తమవుతోంది.

## పిల్లలకు భోజనం పెట్టే విషయంలో రాజీపడేదే లేదు

IVలో

### ఆధార్ ఫింగర్ ప్రింట్స్‌తో కోట్ల రూపాయలు మోసం చేసిన

## అంతర్‌రాష్ట్ర సైబర్ నేరస్థుడి అరెస్ట్

- హార్డ్‌డిస్క్, స్కానర్, ప్రింటర్లు. మానిటర్ స్వాధీనం - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

**కడప క్రైం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:**



ఆధార్ ఫింగర్ ప్రింట్స్‌తో అమాయక ప్రజల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన అంతర్ రాష్ట్ర నేరస్థుడిని జిల్లా పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఆయన శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆధార్ కార్డుకు అనుసందానంగా ఉన్న వేలి ముద్రలను క్లోనింగ్ చేసి జనాల బ్యాంక్ ఖాతాల నుంచి వారికి తెలియకుండా నగదు కాస్తేన్న అంతర్‌రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను రాష్ట్రంలోనే మొట్టమొదటి సారిగా అరెస్టు చేసినట్లు తెలిపారు. అంతర్ రాష్ట్ర సైబర్ నేరస్థుడు ఆధార్ ఆధారిత సమాచార దుర్వినియోగం కేసులో గోరఖ్‌పూర్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శేష నాథ్ విశ్వకర్మ అలియాస్ శేష్‌నాథ్‌శర్మ(27) అనే నిందితుడిని అరెస్టు చేశామన్నారు. ప్రత్యేక పోలీసు టీం మరో ఇద్దరి ముఠా సభ్యులను ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసి జిల్లాకు తీసుకువస్తున్నట్లు ఆయన వెల్లడించారు. దేశంలోని పలు రాష్ట్రాలలో సుమారు 440 మంది వేలి ముద్రలను తయారు చేసి బ్యాంకు ఖాతాలోని నగదును కొల్లగొట్టిన కేటుగాళ్లన్నారు. ఈ మోసాలు బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ (సీఎస్‌పీ) అనుమతి తీసుకొని మోసాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. నిందితుడి వద్ద ఐజీఆర్ఎస్ పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసిన ఒక లక్ష ఆధార్ నెంబర్లు, లక్ష వేలిముద్రలు ఉన్న హార్డ్‌డిస్క్, స్కానర్, రెండు సెల్ ఫోన్లు, ఫింగర్‌ప్రింట్స్ డివైస్, ఒక మానిటర్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రజలందరూ తమ ఆధార్ కార్డుల బయోమెట్రిక్ లాక్ లలేదా తగు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, సైబర్ క్రైం సీఐ శ్రీధర్‌నాయుడు, చిన్నచౌకు సీఐ శ్రీరామ్ శ్రీనివాస్, ఎస్సైలు మధు మల్లేశ్వర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, రవికుమార్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించినట్లు ఎస్పీ అన్బురాజన్ పేర్కొన్నారు.

## విద్యార్థులు మాదక ద్రవ్యాలుకు దూరంగా ఉండాలి: ఎస్పీ






**రాయచోటి టౌన్, ఫిబ్రవరి03 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు తమ తమ పరిధిలో ఉన్న పాఠశాల, కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు యాంటి డ్రగ్ డ్రైవ్ పై రెండవ విడత అవగాహన కార్యక్రమంతో పాటు హోర్డింగ్స్, ప్లెక్సీ, పోస్టర్స్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థిని విద్యార్థులు మారకద్రవ్యాలు బారిన పడకుండా ఉండేందుకు కౌన్సిలింగ్ నిర్వహిచడం జరిగిందని ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వ్యసనం యువతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని మత్తుపదార్థాలకు అలవాటుపడితే దుష్పలితాలు, నిద్రలేమి తీవ్ర ఆందోళన, విపరీత ధోరణి, మానసిక కుంగుబాటు, కళ్లు తిరగడం, మత్తుగా ఉండటం, వణుకు, తలనొప్పి, ఆకలి లేకపోవడం, శారీరక మానసిక స్థితిలో ఆకస్మిక మార్పులు, గందరగోళం, కంటి సమస్యలు, ఒంటరితనం, బరువు తగ్గడం, అధిక రక్తపోటు, గుండె వేగంలో హెచ్చుతగ్గులు, కోపం, చిరాకు, కొత్త స్నేహాలు, అత్యుత్సాహం, డ్రగ్స్ కోసం తపించడం, నేర ప్రవృత్తి, ఆకస్మిక మరణం తదితర దుష్పరిణాలు తెలత్తి జీవితం నాశనమయ్యే ప్రమాదముంటుందని, ఎట్టి పరిస్థితులలోను డ్రగ్స్ జోలికి వెళ్లకూడదని అవగాహన కల్పించారు. జిల్లాలో బస్టాప్‌లు మార్కెట్‌లు స్కూల్స్, కాలేజీలు వద్ద పోస్టర్లు మరియు ప్లెక్సీలులను కాలేజీలలో కరపత్రాలను అందజేయడం జరిగిందని, అలాగే మీ పరిసర ప్రాంతాలు, విద్యా సంస్థలలో డ్రగ్స్ వినియోగించే వారి గురించి 14500 నంబర్‌కు సమాచారం అందజేయాలని సూచించారు. అలా సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని జిల్లా ఎస్పీ హర్షవర్ధనరాజు తెలియజేశారు.

## వాలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు

### గృహ సారథులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణా కార్యక్రమం

**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :**

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 3 కిలోమీటర్లు పైగా పాదయాత్ర చేపట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన అనతి కాలంలోనే 90 శాతం పైగా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే చేర్చే విధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రభుత్వ పథకాలను వాలంటీర్ల ద్వారా ఇంటి ముంగిటకే తీసుకుపోవడం ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, బద్వేలు నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు రోడ్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో బద్వేలు మున్సిపాలిటీ గృహ సారథుల శిక్షణా కార్యక్రమానికి సచివాలయాల కన్వీనర్ యద్దారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి పలువురు వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు హాజరయ్యారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపాలిటీ కన్వీనర్ యద్దారెడ్డి, బద్వేలు నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు 2024 ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ టీడీపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను అరికట్టాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23 సచివాలయాలలో 69 మంది కన్వీనర్లు, 341 మంది వాలంటీర్లు ఉన్నారని, వారికి తోడుగా 682 మంది గృహ సారథులను ప్రభుత్వ పథకాలను ప్రజల ముంగిటకే అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 50 కుటుంబాలకు ఒక వాలంటీరును, ఇద్దరు గృహ సారథులు, ఒక కన్వీనర్ ఉంటారని, వీరు ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి వారిని వైఎస్సార్ సీపీ ప్రతినిధులుగా పరిచయం చేసుకోవాలన్నారు. ఆసరా లబ్ధిదారులు ఉన్న ప్రతి ఇంటికి వార్డు వాలంటీర్లు ప్రభుత్వ ఆసరా లేఖను అందజేయాలన్నారు. గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్ళి ముందుగా గత ప్రస్తుత పరిపాలన పోల్చి కరపత్రాన్ని చదివి వివరించి వారికి ఆ కరపత్రాన్ని అందజేయాలన్నారు. ప్రజామద్దతు (మిగతా IIవ పేజీలో)



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి.

## ఎమ్మెల్యే చొరవతో పెద్దేరు ప్రాజెక్టుకు తారురోడ్డు

### - మాజీ సర్పంచ్ వై.వి.రమణారెడ్డి

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని జింజర్‌పెంట పంచాయతీలో సుమారు 50 దశాబ్దాల క్రితం నిర్మించిన పెద్దేరు ప్రాజెక్టు పాలకుల నిర్లక్ష్యంతో కాలక్రమేనా అభివృద్ధికి నోచుకోక కనీసం రోడ్డు సౌకర్యం లేక స్థానిక రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత ఏడాది ప్రస్తుత ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రాజెక్టు ఆవరణలో పెద్దేరు ప్రాజెక్టు కాలువల నిర్మాణం, ప్రాంగణంలోని కంప చెట్ల దుస్థితిని గమనించి వెంటనే పెద్దేరు ప్రాజెక్టు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. గత ఏడాది సుమారు రూ.56లక్షలతో ఆరెకరాల ప్రాజెక్టు ఆవరణాన్ని సుందర మైన పార్కులతో నిర్మించి పెద్దేరు ప్రాజెక్టును ఓ ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయించి నేడు రాష్ట్రంలోనే ప్రాజెక్టు ప్రముఖ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతోందని మాజీ సర్పంచ్ నేటి వాటర్ షెడ్ ఛైర్మన్ వైవీ రమణారెడ్డి ప్రశంసించారు.

## ముగ్గురు జూదరులు అరెస్ట్

దువ్వూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఐబయనపల్లె గ్రామంలో జూదం ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.6500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు చాగలమర్రి నుంచి కొంత మంది వచ్చి కేసీ కాలువ కట్ట వద్ద జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో దాడులు నిర్వహించి వారిని అరెస్టు చేసి నగదు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. త్వరలో వీరిని మైదుకూరు కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

## 2వ రోజు దివ్య బలిపూజ

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మరియ తల్లి నడయాడిన ప్రాంతమంతా పావన మవుతుందని వారి కుటుంబాలలో శాంతి సమాధానాలు వెల్లివిరుస్తాయని టేకూరుపేట విచారణ గురువులు ఫాదర్ ముల్లపాటి వరప్రసాద్ కోరారు. లూర్దు మాత ఉత్సవాలు మరియాపురం కడప 2వ రోజు దివ్య బలిపూజను రేణిగుంట విచారణ గురువులు ఫాదర్ సుసై నాదన్ సమర్పించారు. పూజ ప్రారంభంలో ప్రత్యేకంగా అలంకరించిన లూర్దుమాత తేరును పురవీధుల గుండా పరిశుద్ధ గీతాలాపన, జపాలను జపిస్తూ ప్రదర్శించారు. పాటలు, తేరు, దివ్య బలిపీఠం, అలంకరణ, కారుణ్య సంఘం వారు నిర్వహించారు. కార్యక్రమంలో విచారణ గురువులు బిరుసు రాజా, కైపు చంద్ర పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

కడప క్రైం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచు కోవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. శుక్రవారం పోలీసు లు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజ లను చైతన్యం చేస్తు న్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 266 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 214 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 52 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

## ముగ్గురి రియల్టర్లపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

రియల్ వ్యాపారంలో వచ్చిన గొడవల్లో భాగంగా చంపుతామని బెదిరించిన ముగ్గురి రియల్టర్లపై కేసు నమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ చెప్పారు. మదనపల్లె మండలం పొన్నూటిపాలెంకు చెందిన మధుసూదనరెడ్డి రియల్ వ్యాపారం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో ఈయనకు కర్నాటకాకు చెందిన ముగ్గురి రియల్టర్ల మధ్య ఇటీవల గొడవలు జరిగాయి. కాగా వ్యాపా రంలో విభేదాలు రావడంతో గొడవ పడ్డారు. దీంతో ముగ్గురు కలిసి మదుసూదన్ ఇంటికెళ్లి ఆయనతో గొడవ పెట్టుకొని చంపుతామని బెదిరించారు. ఈ క్రమంలో బాధితుడు ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ముగ్గురి రియల్టర్లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అత్తింటివారిపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

చంపుతామని ఫోన్‌లో బెదిరించిన 11మందిపై కేసు నమోదు చేసినట్లు తాలూకా సిఐ సత్యనారాయణ చెప్పారు. కొత్తపల్లె పంచాయితీ కొత్తఇండ్లుకు చెందిన సుధారాణి, బాలప్రసాద్ దంపతుల మధ్య కొద్దిరోజులుగా గొడవలు జరుగుతున్నాయి. బాలప్రనసాద్ భార్యను వదిలి మరో మహిళను వివాహం చేసుకోవడంతో వీరి మధ్య వివాదం నడుస్తొంది. దీంతో ఆమె తన పుట్టిల్లు కర్నాటకాకు వెళ్ళిపోయింది. గొడవల్లో భాగంగా బాలప్రసాద్ కుటుంబసభ్యులు సుధారాణికి ఫోన్‌చేసి చంపుతామని బెదిరించడంతో బాధితురాలు ఫోన్‌లో వాయిస్ రికార్డుచేసింది. అనంతరం తాలూకా పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టింది. ఈ మేరకు బాలుప్రసాద్ సహా అతని కుటుంబీకులు మరో పదిమందిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

## యువతి ఆత్మహత్య

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

అనారోగ్యంతో భాదపడుతూ జీవితం మీద విరక్తి చెందిన ఓ యువతి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకొంది. ఈ సంఘటన గురువారం రాత్రి కురబలకోట మండలంలో జరిగింది. మండలంలోని మట్లివారిపల్లె పంచాయితీ గొడింద్లవారిపల్లెకు చెందిన మోహన్ కుమార్తె కౌసల్య(17) 8వ తరగతి వరకు చదివింది. కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతోంది. దీంతో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఇంటిలో పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు బాధితురాలిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె పరిస్తితి విషమంగా మారడంతో మృతిచెందింది. దీనిపై ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సుకుమార్ తెలిపారు.

## మిట్స్‌లో ఎంబిఏ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం

కురబలకోట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



కురబలకోట మండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు లేటెస్ట్ వెర్షన్ ఆఫ్ టాలీపై శిఓణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 40మంది విద్యార్థులు 30గంటల సమయం శిక్షణను ఇచ్చినట్లు ట్రైనర్ శ్రీనివాసులు, గుడ్‌విల్ కంప్యూటర్ మదనపల్లె వారు శిక్షణ అందించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. వీరికి ట్రైనింగ్ తరువాత పరీక్షలు నిర్వహించి మెరిట్ సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. ఉత్తీర్ణులైన వారిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ, విబాగాది పతులు అభినందించారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం మనదే

రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మని మదన పల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు జయరామ్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. నారాలోకేష్ పాదయాత్ర లో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ రాబోయే 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ విజయం ఖాయమని సిఎంగా చంద్రబాబునాయుడు ఉంటారని జోష్యం చెప్పారు. ఆయనతో పాటు రామ సముద్రం మండల నాయకులు పాల్గొని పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



మండలంలోని ఎరువుల దుకాణా లను సహాయ వ్యవసాయ సంచాలకులు దీక్షకుమారి, వాల్మీకిపురం ఏడిఏ వాణిశ్రీ, వ్యవసాయ సంచాలకులు చంద్రకళ క్రిష్ణ వేణి, ఏఓ మోహన్‌కుమార్‌లు శుక్రవా రం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఏఓ మాట్లాడుతూ ఎరువులను ఎంఆర్‌పి ధరలకే అమ్మాలని అంత కంటే అధికరేట్లుకు విక్రయిస్తే లైసెన్స్‌లను రద్దు చేస్తామన్నారు. ఎరువులను రైతుల బయోమెట్రిక్ తీసుకొని అమ్మాలని, అమ్మకాలు జరిపిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలన్నారు. స్టాక్‌బోర్డు ను రోజు నోట్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ మోహన్‌కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాగభూషణం కళాశాల విద్యార్థులకు అవగాహన

బద్వేలు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :



నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన డిగ్రీ ఇంటర్ ఒకేష నల్ వెటరినరీ విద్యార్థినీ విద్యార్థులకు ప్రయోగాత్మకమైన వాటిపై అవగాహన కల్పించేందుకు ప్రొద్దుటూరు వెటరినరీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వైకుంటారావు అనుమతితో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ రాచపూడి దిలీప్ బృంధం ఆధ్వర్యంలో కళాశాల ప్రయోగశాలలోని పశు పోషణ, పశువుల నిర్వహణ, పాల పారిశ్రామిక సంస్థ ప్రయోగశాల పరికరాలు, డెయిరీ ఫాం అంశాలపై విద్యార్థులకు క్లుప్తంగా వివరిం చడం జరిగింది. కార్యక్రమంలో నాగభూషణం కళాశాల అధ్యాపకులు సుబ్ర మణ్యం, ఒకేషనల్ జూనియర్ కళాశాల బయో టెక్నాలజీ అధ్యాపకులు సఖీన, వెటరినరీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ చరిత, డా॥ రమ్య, డా॥ ప్రశాంత్ బాబు, డా॥ సుబ్రమణ్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రిప్ సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కాశినాయన, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :



మండలంలోని సావిశెట్టిపల్లె రైతు భరోసా కేంద్రంలో ఏడిఏ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఏవో మహేష్ మాట్లాడుతూ డ్రిప్ రిజిష్ట్రేషన్ కంపెనీ ఎలా మార్చుకోవాలి మరియు 90 శాతం, 70 శాతం సబ్సిడీ పై క్షుణ్ణంగా రైతులకు వివరించారు. అలాగే డ్రిప్ పరికరముల ఆమ్ల చికిత్స ఎరువుల వాడకం గురించి వివరించారు. అదే విధంగా సర్పంచ్ సగిలి వర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం మన గ్రామంలోనే రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకొని అర్హులైన రైతులు పొందవలసినదిగా, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శశికళ, కంపెనీ ఉద్యోగులు, మాజీ సర్పంచ్ రఘురామిరెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గ్రామ వ్యవసాయ సలహా మండలి బోర్డు సమావేశం

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :



రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి బోర్డు సమావేశం నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల రైతులు హాజ రయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి వ్యవసాయ సహాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజా మాట్లాడుతూ రైతులు పంట నమోదు చేసుకోవాలని, లేని యెడల ప్రభుత్వ పథకాలు లబ్ధి కోల్పోతా రని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వైపు మొగ్గు చూపాలని వివరించారు.రైతులు విత్తనాలు ఎరువులు, పురుగు మందు లను పరీక్షించుకొని వాడుకోవాలని ఎరువుల అంగడి వల్ల అయితే విత్తన పరీక్షలు 300 రూపాయలు ఎరువులకు అయితే 1000 రూపాయలు పరీక్షలు చేయించుకునేందుకు అవసరమవుతుందని, అయితే రైతులకు ఉచితంగా చేస్తారని వివరించారు. అనంతరం గుంతపల్లె ఆర్బీకేను తనిఖీ చేయడం జరిగింది. కార్య క్రమంలో ల్యాబ్ వ్యవసాయ అధికారిణి మాధురి, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, రవి, అరుణ్, ఎంపిఈవో బిందు పాల్గొన్నారు.

## బైకులు ఢీ.... ముగ్గురికి గాయాలు

సంబేపల్లి.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి నారా యణ రెడ్డి గారిపల్లి వద్ద శుక్రవారం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి గాయాల య్యాయి. పోలీస్‌ల వివరాల మేరకు యర్రగుంట్ల హరిజనవాడకు చెందిన మహేష్ తన తమ్ముడు లోకేష్‌ను తన ద్విచక్ర వాహనంలో రాయ చోటిలోని పాఠశాలకు తీసుకెళ్తుడగా నారాయణరెడ్డిపల్లె పెట్రోల్ బంక్ వద్దకు రాగా ఎదురుగా వస్తున్న మరో దిచక్ర వాహనం ఢీకొనడంతో ముగ్గురు గాయపడ్డా రన్నారు. వీరిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించినట్లు తెలిపారు.

## ఎరువుల తయారీపై అవగాహన సదస్సు

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలోని బొమ్మవరం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద ఎరువుల తయారీపై అనంతరాజు పేట హార్టీకల్చర్ కాలేజీ ప్రొఫెసర్ డా.సయ్యద్ సదర్‌నిషా రసాయనిక ఎరువులపై రైతులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట పొలాల్లో రసాయన ఎరువులు ఎలా తయారు చేయాలి, వాటి వల్ల ఉపయోగాలు, పంటలకు తెగుళ్ల సోకి నప్పుడు ఎలాంటి ఎరువులు వాడాలి తదితర విషయాలపై రైతులకు అవగాహన కల్పించి ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శారదా, డా.శిరీష, లలిత, దీప్తీ కిరణ్, కళాశాల విద్యార్థులు, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు చౌడవరం సుబ్బనరసయ్య, బొమ్మవరం ఉప సర్పంచ్ రామాంజనేయులు హార్టికల్చర్ అధికారులు రామయ్య పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో 4వ తిరుమల పాదయాత్ర

టి.సుండుపల్లి.ఫిబ్రవరి03 ప్రభాతవార్త

సానిపాయి చిన్నగొల్లపల్లి మర్రిచెట్టు దగ్గర శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ నెల 08వ తేదీన పాదయాత్ర ప్రారంభమవుతుందని సర ్పంచ్ రామ చంద్ర తెలియజేశారు. ఈ పాదయాత్ర మాజీ రాజంపేట ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి స్ఫూర్తితో పాదయాత్ర చేస్తున్నామన్నారు.

## ఉపాధి పనులకు సామాజిక తనిఖీ

చిన్నమండెం.ఫిబ్రవరి03 ప్రభాతవార్త

మండలంలోని 13 గ్రామాలలో 2021 ఏప్రిల్ 1 నుంచి 2022 మార్చి 31 వరకు చేపట్టిన 1004 పనులకు ఖర్చు చేసిన 11 కోట్ల 34 లక్షల 3 వేల 8వందల 38 రూపాయల జాతీయ ఉపాధి హామీ పనులకు నేటి నుంచి యస్ఆర్‌పి సూర్యచక్రం ఆధ్వర్యంలో 7 మంది డిఆర్‌పిలు శనివారం నుంచి సామాజిక తనిఖీ నిర్వహించినట్లు ఏపిఓ మాధవి తెలిపారు. ఈ సందర్భంగా అన్ని పనులకు సంబందించి రికార్డులను శుక్రవారం సామాజిక తనిఖీ బృందానికి అందజేయడం జరిగింది. అన్ని గ్రామా లలో ఉపాధి ద్వారా చేపట్టిన పనులకు సంబందించి కూలీలను విచారించడంతో పాటు పనులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమాలను వెలికి తీయడం జరుగుతోందని సామాజిక తనిఖీ బృందం తెలిపారు. 7 మంది డిఆర్‌పిలకు ఒక్కరికి రెండు గ్రామాలు కేటాయించడం జరిగింది. జరిని పనులపై గ్రామాలలో సమావేశం నిర్వహించి కూలీలను విచారిం చడం జరుగుతోంది. తనిఖీ పూర్తి అయిన తర్వాత మండలంలో బహిరంగ సమావేశంలో అక్రమాలను వెల్లడించడ జరుగుతోందని యస్ఆర్పీ తెలిపారు.

## కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ

గాలివీడు.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బాలికల ఉన్న త పాఠశాల విద్యార్థులచే శుక్రవారం హెచ్ఈవో సత్యనారాయణ, డిపిఎంవో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ అనం తరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యాధికారులు మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కుష్టు అంటు వ్యాధికాదని ప్రారంభదశలోనే గుర్తించి వ్యాధి నిర్ధారణ చేసుకుంటే వైద్యులు సలహా సూచనలు ప్రకారం ప్రారంభ దశలోనే నయం చేసుకో వచ్చన్నారు. చర్మంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు కనుబొమ్మలు, కనురెప్పలు, వెంట్రు కలు రాలిపోవడం కనురెప్పలు మూతపడటం అరచేతులు, అరికాళ్ల స్పర్శ కోల్పో వడం పాదాలలో బలహీనత నడును _న్నప్పుడు జారిపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను సంప్ర దించి లెప్రసి కుష్టు వ్యాధి పరీక్ష చేసుకుని నిర్ధారణ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హచ్ఈ వో సత్యనారాయణ, డిపిఎంవో కృష్ణారెడ్డి, హెడ్‌మిస్సెస్ నిర్మల, సిహెచ్‌వో సుబ్బలక్ష్మీదేవి, పిహెచ్ఎన్ షమీమ్ తార, హెల్త్ సూపర్ వైజర్ కె.మహేశ్వరరెడ్డి, ఏఎన్ఎం జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దలేబాకలో విగ్రహాల ప్రతిష్ట

### - ప్రత్యేక పూజలు చేసినఎమ్మెల్యే, ఆర్టీసీ ఛైర్మన్

కమలాపురం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



కమలాపురం నియోజకవర్గం లోని పెద్దలేబాక, బక్కిరెడ్డిపల్లె గ్రామాల సరిహద్దున నూతనంగా నిర్మిం చిన సిద్దేశ్వర స్వామి ఆల యంలో అట్టహాసంగా విగ్రహా ల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. సిద్దేశ్వర స్వామి, పార్వతీదేవి, గణపతి స్వామి, సుబ్రమన్య స్వామి, నాగులు విగ్రహాలను వేద మంత్రోచ్చారణల మధ్య ఘనంగా ప్రతిష్టించారు. వేద పండితులు శేఖర్ శర్మ ఆధ్వర్యంలో గడి యారం ప్రసాద్ శర్మ బృందం మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా వేద మంత్రాలతో విగ్రహాల ప్రతిష్ట నిర్వహించారు. తెల్లవారుజామునే ప్రత్యేక హోమాలు గణపతి పూజ, కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జుం ్రెడ్డిల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వీరారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు యత్నించిన వృద్దురాలు మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:

పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించిన వృద్దురాలు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పుంగనూరు మండలం కొత్తపల్లెకు చెందిన సుబ్బమ్మ(70) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ రెండురోజు క్రితం పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించింది. ఈ క్రమంలో కుటుంబసభ్యులు బాధితురాలిని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి చేర్పించి చికిత్సలు చేయిస్తున్నారు. గురువారం రాత్రి ఆమె పరిస్తితి విషమించగా మృతి చెందింది. ఈమెకు ఇద్దరు పిల్లలు కలరు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు పుంగనూరు పోలీసులు తెలిపారు.

## అనుమతుల పేరుతో చెలరేగుతున్న మట్టి మాఫియా

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలోనే అత్యంత విలువైన నాణ్యమైన మట్టి దొరి కది జిల్లెల్లమడక చెరువులోనే. ఈ మట్టిని అదునుగా తీసుకొని కొంత మంది మట్టి మాఫియా ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల తో చేతులు కలిపి అనుమతుల పేరుతో అడ్డగోలుగా మట్టిని తరలిస్తున్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. జిల్లెల్లమడక చెరువులో అన్ని విధాలా అందరికి అవసరమైన మట్టి రోడ్లకు తదితర ఉపయో గాలకు గ్రావెల్ కూడా ఇక్కడే అరుదుగా దొరుకుతుంది. అయితే వీటిని సొమ్ము చేసుకునేందుకు ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఒకటి, 2 రోజులు ఇచ్చి పర్యవేక్షించిన అధికారులు అక్కడ ఉండరు. అయితే అనుమతుల పేపర్ చూపిం చి అడ్డగోలుగా మట్టి తరలిస్తూ కొందరు మట్టి మాఫియా జేబులు నింపుకుంటు న్నారనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. మరో పక్క రెవెన్యూ అధికారులను అనుమతులిచ్చారా అని వివరణ కోరినా మాకు ఎటువంటి సంబంధం లేదంటు న్నారు. ఇరిగేషన్ అధికారులు అనుమతులు ఇచ్చారని పేపర్లు చూపించి మట్టి మాఫియా రోజు రోజుకు మట్టిని అక్రమంగా తరలిస్తూ అందిన కాడికి దండుకుం టున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. మట్టిని తరలించే సమయంలో రోడ్డుపై దుమ్ము, దూళి, కాలుష్యం లేకుండా నీటిని చల్లి అధికారులు దగ్గరుండి మట్టి తర లించాలే తప్ప ఇష్టానుసారం రాత్రనక, పగలనక యంత్రాలతో మట్టిని తరలిస్తు న్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మట్టి మాఫియా ఆగడాలను అరికట్టకపోతే ప్రభుత్వ ఆదాయానికి గండి పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### ఆర్ఎంపి డాక్టర్ జయచంద్రబాబు

చిన్నమండెం.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



బద్వేలు పట్టణ మరియు పరిసర ప్రాంతాలలో గత 25 సంవత్సరాలు పైగా నిరుపేద ప్రజలకు అవసరమైన వైద్య సేవలందించడంలో ఆర్ఎంపి డా॥ జి.జయచంద్ర బాబు ఎంతగానో కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందు తు న్నారు. బద్వేలు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి రాజేశ్వరి మెడికల్ స్టోర్ వద్ద గత 25 సంవత్సరాలు పైగా నిరుపేద ప్రజలకు అధిక బరువు, బీపీ, చిన్న పిల్లలకు లైనర్, మెజర్‌మెంట్స్ పరీక్షలు ఉచితంగా చేస్తున్న ఫుడ్ అండ్ న్యూట్రిషన్ ఆర్ఎంపి డా॥ జి.జయ చంద్ర బాబు పేద, మధ్య తరగతి ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలను చేపట్టడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలురోజూ క్రమం తప్పకుండా వ్యాయామం, నడక, వాకింగ్, జిమ్ లాంటివి చేయడం ద్వారా మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడుతా యన్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్ లాంటి వ్యాధులు కలిగిన వారు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ ఉన్నపుడే ఎటు వంటి అనారోగ్యానికి గురికాకుండా ఉంటారన్నారు. పేద ప్రజలకు సేవలం దించే విధంగా తాను ఎల్లపుడు అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

## రేపు స్వర్ణ బిందు ప్రాసన

చాపాడు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

పుష్యమి నక్షత్రము సందర్భంగా ఆదివారము మండలంలోని ఆదిత్య ఆయు ర్వేద గ్రామ్ ఆసుపత్రి యందు 0 నుండి 16 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు స్వర్ణ బిందు ప్రాసన అనగా వ్యాధి నిరోధకతను పెంచడంతోపాటు. జ్ఞాప క శక్తిని కూడా పెంచే ఆయుర్వేద చికిత్సలలో అతి అద్భుతమైన చికిత్స స్వర్ణ బిం దు ప్రాసన అని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గూడూరు రవికుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటల నుండి రెండు వరకు గూడూరు లక్ష్మీకాంతమ్మ హెల్త్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేయనున్నట్లు ఆయన తెలి పారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## విశ్వనాథ్‌గారి పేరిట అవార్డులు అందజేయాలి

### ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

కళాక్షేత్రంలో ప్రతిభ చూపించే వారికి కళాతపస్వి కే.విశ్వనాథ్ గారి పేరిట రా ష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అవార్డులు అందజేయాలని సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండు చేశారు. సినీరంగంలో విశ్వనాథ్ గారు ఎన్నో మరపురాని ఆణిముత్యాల్లాంటి చిత్రాలు తీశా రని ఆయన మరణం తీరనిలోటన్నారు. ఆయన తన చిత్రాల ద్వారా ఎందరో కథా నాయకులను స్టార్ హీరోలుగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఆయన దక్షిణాది చిత్రాలను జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మహా తపస్వి అని పేర్కొన్నా రు. తెలుగు చిత్ర సీమలో ఎందరో దర్శకులకు మార్గదర్శి అయిన ఆయన మృతి వల్ల చిత్రపరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయిందన్నారు. విశ్వనాథ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిత్రసీమకు ఆయన చేసిన సేవలకు గుర్తుగా విశ్వనాథ్ గారి పేరిట అవార్డులు ఏర్పాటు చేసి ఆయన్ను గౌరవించాల్సిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## 5న జరిగే రైతు సదస్సును జయప్రదం చేయండి

మైదుకూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

కృష్ణానది పరివాహ ప్రాంతమైన రాయలసీమలో కృష్ణానది యజమాన్యం బోర్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని ఫిబ్రవరి 5వ తేదీన తలపెట్టిన రైతు సదస్సును జయప్రదం చేయాలని రైతు సేవా సమితి నాయకుడు ఏ.వి రమణ కోరారు. 2014 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్లో ఏర్పా టు చేయాలని ఉందని కృష్ణానదిలో ప్రధాన నీటి ప్రాజెక్టు అయిన శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు, అలాగే సాగునీరు ఉప ప్రాజెక్టులు కడప జిల్లాలో ప్రధాన ప్రాజెక్టు అయి నటువంటి కేసీ కెనాల్, తెలుగు గంగ ప్రాజెక్టు ఉన్నాయని ఈ రెండు ప్రాజెక్టులు కడప జిల్లాలో ముఖ్యంగా మైదుకూరు నియోజకవర్గంలో ఎక్కువ నీటిపారుదల ఉన్నదని అన్నారు. రాయలసీమ రైతులకు జరుగుతున్న అన్యాయంలో రైతు ఉద్యమాలలో ప్రధాన ప్రాంతం మైదుకూరు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పు డు కృష్ణానదితో ఎటువంటి సంబంధం లేనటువంటి ప్రాంతమైన విశాఖపట్నంలో కేఆర్ఎంబి కార్యాలయం ఏర్పాటు చేయాలనె ప్రతిపాదన పంపడం జరిగింద న్నారు. రాష్ట్రంలో న్యాయ రాజధాని కర్నూల్ లో ఏర్పాటు చేయాలని రాయలసీమ గర్జన జరిపినటువంటి ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్నటువంటి నిర్ణయం రాయల సీమ రైతుకు ద్రోహం చేయడమే అని ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జరుగుతున్న నిరసన కార్యక్రమాలలో రాజకీయాలకతీతంగా మైదుకూరు నియోజకవర్గం రైతాం గం పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి రైతు ఉద్యమ దెబ్బను చూపించాలని. కావున ప్ర తి రైతు 5వ తేదీ మైదుకూరు జిల్లా పరిషత్ స్కూల్ నందు ఉదయం గం''10 లకు జరగబోయే రైతు సదస్సులో పాల్గొనాలని కోరారు.

## అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

ఎరువులు ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఉమామ హేశ్వర్ ఆదేశాల మేరకు అధికారులు ఇన్స్ పెక్టర్ ఇదురు భాషా, వ్యవసాయ అధికారి బాలగంగాధర్ రెడ్డి, విజిలెన్స్ సిబ్బంది జి. గంగిరెడ్డి, సి.రమేష్, కె. నాగేశ్వర్ రావు, కృష్ణా నాయక్, ప్రొద్దుటూరు మండల వ్యవసాయ అధికారి శివశంకరరెడ్డి బృందంగా ఏర్పడి మండల పరిధిలోని, పట్టణంలోని మహలక్ష్మి ఫర్టిలైజర్స్, వరసిద్ధ వినాయక సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేశారు. శ్రీ వరసిద్ధి వినాయక సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం నంద ఎరువులు నిల్వలు స్టాక్ రిజిస్టర్ తో సరి చూడగా స్మార్ట్ కెమ్ కంపెనికి సంబంధించిన డిఏపి 5 బస్తాలు తేడా రావడంతో ఆ ఎరువును అమ్మకాలను నిలుపుదల చేశారు. అలాగే శ్రీ మహాలక్ష్మి ఫర్టిలైజర్స్ కంపెనీ నందు ఎరువుల నిల్వలు స్టాక్ రిజిస్టర్ తో సరి చూడగా, ఆర్సీఎఫ్ కంపె నికి చెందిన 20 బస్తాలు 15-15-15 ఎరువులు తేడా రాగా దానికి సంబంధించిన ఎరువులు అమ్మకం నిలుపుదల చేశారు. ఎరువులు నిల్వలు తేడా వస్తే కఠిన చర్య లు తీసుకుంటామని హెచరించారు. జిల్లాలో ఎరువుల నిల్వలు సమృద్ధిగా వున్నా యని, ఎవరైనా డీలర్లవ ఎరువుల కొరత సృష్టించి, అధిక ధరలకు అమ్మనట్లయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## విలేకరిపై కాల్పులు.. ఆలస్యంగా వెలుగులోకి

రాయచోటి టౌన్.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ఒక టీవి చానల్ విలేకరిపై గుర్తు తెలియని వ్యక్తులు కాల్పులు జరిపిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని చిత్తూరు మదనపల్లి రహ దారి దగ్గర ఉన్నటువంటి శివాలయం వీధిలో ఈ సంఘటన జరినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. పీలేరులో ఒక టీవి ఛానల్ విలేకరిగా పనిచేస్తున్న పర్వతరెడ్డి (45) గత నెల 31 సాయంత్రం 5:30 కు చిత్తూరు రింగ్‌రోడ్డు నుంచి బయలుదేరి రాయచోటికి ద్విచక్రవాహనంపై వెళ్తుం డగా శివాలయం కూడలి వద్దకు రాగానే గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడం తో గాయపడినట్లు పట్టణ సిఐ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. తొలుత రాయి వచ్చి తగిలిందని భావించిన వ్యక్తి కడపలోని ఓ ప్రవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వెళ్లగా అతన్ని పరిశీలించిన వైద్యులు అతని శరీరంలో ఉన్నది రాయి కాదు బుల్లె ట్ ఉన్నట్లు గుర్తించి వెంటనే వేలూరు సిఎంసీకి తరలించడంతో అక్కడ వ్యక్తులు శస్త్రచికిత్స ద్వారా బుల్లెట్‌ను వెలికితీశారు. అనంతరం పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలి

మైదుకూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



పకృతి వ్యవసాయం మీద రైతులు అవగాహన కలిగి ఉండాలని జీ.వి సత్రం య స్జీవో కార్యాలయంలో కడప నాబార్డ్ డియంయం విజయ్ విహారి అన్నారు. మైదుకూరు మండలంలోని జీ.వీ సత్రం యస్జీవో ఆఫీసులో శుక్రవారం నా బార్డ్ వారి సహాయ సహకారంతో డిసిసిబి, యస్జీవోఆధ్వర్యంలో జీవనోపాదుల యజమాన్య అభివృద్ధి, సుస్థిర సహజ వ్యవసాయ పద్దతులపై స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నాబార్డ్ డియంయం విజయ్ విహారి హాజరయ్యారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ పకృతి వ్యవసాయం వలన ఎంతో ఉపయోగకరమని, భూమిలో గర్భాన శాతం పెరుగుతుందని, భూమి లో పోషకాలు, భూమి సారం శక్తి ఉంటుందని, పకృతి వ్యవసాయ పంటలు, ఆకుకూరలు,కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యం ఎంతో బాగుంటుందని తెలి యజేశారు.ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్, ప్యారా వాలంటెర్ సురేష్, యస్జీవో రాజశేఖర్ రెడ్డి, ఎఫ్ పి ఓ అధ్యక్షులు రామచంద్రారెడ్డి,సీఈఓ సూర్యనారాయణ రెడ్డి,బాలయ్య సిఆర్పి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

Name changes Old name SHAIK MAHABOOB BASHA S/o, SHAIK MASTHAN M/o. SHAIK MASTHANAMMA Door no 2/19A, Somireddy Palli (u) (po) B.MATTAM (m) YSR (D), A.P. Pincode 516 503 New names KALLURI SIDDAIAH S/o. KALLURI MASTHANAIAH M/o. KALLURI MASTHANAMMA

## గడప గడపతో సమస్యల పరిష్కారం : ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం వల్ల ప్రజాసమస్యలు అప్పటి కప్పుడు పరిష్కారం అవుతున్నాయని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్ర వారం పట్టణంలోని 32వ వార్డులో 3వ రోజు గడప గడపకు కార్య క్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవ రత్నాల బుక్‌లెట్‌తో పథకాలు లబ్ది పొందు తున్న ఇండ్ల వద్దకు వెళ్ళి అవగాహన కల్పించారు. వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారా నికి అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. మురికినీటి కాలువలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ మనూజారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు మేస్త్రీ శ్రీనివాసులు, ఎస్‌వి.రమణ, ఎన్‌వి.రమణ, సహదేవరెడ్డి, రామశెట్టి శివయ్య, నాయకులు ఇర్ఫాన్‌ఖాన్, శరత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీల పోస్టర్లు ఆవిష్కరణ

మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



నేతాజి సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 6, 7వ తేదీల్లో నిర్వహించే కబడి పోటీల వాల్ పోస్టర్లను శుక్రవారం బిజెపి రాజంపేట జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏవి.సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ కబడి టోర్నమెంటు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడలు, యువతలు శారీరక మానసిక దృఢత్వాన్ని, ఏకాగ్రత, ఐక్యతను పెంపొం దిస్తాయన్నారు. భారతీయ జనతాపార్టీ అన్ని రాజకీయ పార్టీలు లాగా కాకుండా దేశం, ధర్మం కోసం, సమాజం కోసం కృషి చేస్తొందన్నారు. ఈ పోటీల్లో గెలు పొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు పురుషోత్తం, భగవాన్ పాల్గొన్నారు.

## 7న కేంద్ర కార్యాలయాల ఎదుట నిరసనలు : సిపిఐ

మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :




ఉపాధి హామీ పథకంలో భారీకోత విధించడం పట్ల ఈనెల 7న కేంద్ర కార్యాలయాల వద్ద నిరసనల కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రాష్ట్ర కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు క్రిష్ణప్ప తెలిపారు. శుక్రవారం ఎస్‌టియు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కేంద్ర బడ్జెట్‌లో రూ.29వేల కోట్లు కోతపెట్టడాన్ని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. బిఎస్ఎన్ఎల్, తపాలా, ఆకాశవాణి కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఉపాధిహామీ పథకంతో పాటు ఆహార భద్రతకు లోటు ఏర్పడేలా నిధులు తగ్గించడంపై నిరసనలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు మునుస్వామి, నవీన్, శోభ, నిర్మల, గౌరమ్మలు పాల్గొన్నారు.

## కె.విశ్వనాథ్ మృతి సినీరంగానికి తీరనిలోటు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



సినీ దర్శకులు కె.విశ్వనాథ్ మృతి సినీ రంగానికి తీరని లోటని జ్ఞానాంబిక కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్ శుక్రవారం అన్నారు. విశ్వనాథ్ మృతికి గరుప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక స్టూడియోలో సౌండ్ రికార్డు ఆర్టిస్టుగా సినీ జీవితాన్ని ప్రారంభించిన విశ్వనాథ్ దర్శకునిగా, సామాజిక సంస్కరణల ఆవశ్యకతపై అనేక మంచి చిత్రాలు అందించారన్నారు. విశ్వనాథ్ చిత్రాలలో తెలుగు సంస్కృతి ప్రతిభింబిస్తుందని అభివర్ణించారు. ఎస్‌వి యూనివర్శిటిలో తాను విశ్వనాథ్‌ను సన్మానం చేయడం ఎన్నటికి మరువలేనన్నారు.

## కడప కోసం మదనపల్లెను బలిచేస్తారా

మదనపల్లె, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లా అయిన కడపను అభివృద్ధి పరుచుకునేందుకు ఓ చరిత్రకలిగిన పట్టణం మదనపల్లెను బలిచేస్తారా అంటూ సిఎం తీరుపై వీసికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ మండిపడ్డారు. మదనపల్లె మీదుగా వెళ్ళేలా రూపొందించిన కడప-బెంగుళూరు రైల్వేలైను మార్పుచేసి, నూతన ప్రతిపాదనలు మేరకు ముదిగుబ్బ మీదుగా వెళ్ళేలా దాన్ని మార్చాలని గతంలో సిఎం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడాన్ని కడప ఎంపి అవినాష్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర రైల్వేశాఖ అశ్వనివైష్టవ్‌ను కలసి వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. కడపనుంచి ముద్దనూరు, ముదిగుబ్బ మీదుగా ధర్మవరం పుట్టపర్తి లైనులో కలిసేలా ప్రాజెక్టు ఆకృతులు మార్చాలంటూ కేంద్రానికి లేఖరాయడం జరిగిందన్నారు. ఈ ప్రతిపాదన మదనపల్లె ప్రాంత అభివృద్ధికి గొడ్డలిపెట్టులాంటిందని తెలిపారు. మదనపల్లెకు జిల్లా లేదు, సిక్స్‌వే లేదు, మంత్రి పదవిలేదు ఇప్పుడు కడప-బెంగుళూరు రైల్వేలైన్ కూడా లకుండా చేస్తారా అంటూ మండిపడ్డారు. ఈ రైల్వేలైన్‌పై స్పందించకపోతే భవిష్యత్తులో వైకాపా భారీ మూల్యం చెల్లించక తప్పదని శివప్రసాద్ అన్నారు.

## టీబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

పీలేరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



పీలేరు ప్రభుత్వాసుపత్రిలోని టిబి యూనిట్ నందు ప్రధానమంత్రి ముక్త భారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్ ఆధ్వర్యంలో టీబి వ్యాధిగ్రస్థులకు ఉచితంగా పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం 18మంది వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేయడం జరిగింది. సాయిలీల ఆసుపత్రి అధినేత డాక్టర్ రెడ్డివారి రవిశంకర్‌రెడ్డి ఒకరికి ఆరునెలలు సరిపడే పౌష్టికాహారం అందజేశారు. మాదవి ఆసుపత్రి అధినేత లక్ష్మి కాంత్‌రెడ్డి, ఝూన్సి ఆసుపత్రి దినేష్‌కుమార్‌రెడ్డి వీరు కూడా ఒకొక్కరికి ఆరు నెలలు సరిపడే ఆహారం అందజేశారు. 116మంది వ్యాధిగ్రస్తులు యూనిట్ పరిధిలో ఉండగా 70మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో వ్యాదిగ్రస్తులకు పంపిణీ చేసిన వారిలో డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్, యూనిట్‌కు చెందిన సిబ్బంది, హెల్త్ సూపర్‌వైజర్స్, ఉపాధ్యాయురాలు హేమలత, హెల్త్ ఎడ్యుకేటర్ ఉష, సూపర్‌వైజర్ విజయలక్ష్మి కలరు.

## గండి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కన్నయ్య శివైక్యం

చక్రాయపేట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



పులివెందుల నియోజకవర్గం పరిధి లోని శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆల య ప్రధాన అర్చక స్వాములు వర్తి కన్నయ్య ఆచార్యులు గురువారం రాత్రి పది గంటలకు మృతి చెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు. వారిలో ప్రస్తుత ఆలయ ప్రధాన అర్చకులుగా వర్తి కేసరి, వర్తి రాజా స్వాములు పనిచేస్తున్నారు. గత దశాబ్దల కాలంగా శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చక స్వాములుగా రాష్ట్రవ్యాప్తంగానే కాక కర్ణాటక, తెలంగాణ వాసులకు ఆయన సుపరిచితులు. మౌనమునిగా ఉంటూ అందరినీ ఎప్పుడూ నవ్వుతూ పలకరిస్తూ ఆశీర్వదించేవారు. ఆయన అంత్య క్రియలు శుక్రవారం సాయంత్రం ముగిశాయి. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ తులసి రెడ్డి, గండి ఆలయ చైర్మన్ రాఘవేంద్రరావు ,ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిరు

## వర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

రామాపురం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



కర్నూల్- చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి పంచాయతీ టోల్గేట్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలోఆగి ఉన్న లారీని వెనుకు వైపు నుంచి టీవీఎస్ ఎక్సెల్ స్కూటర్ ఢీకొంది. ఈ సంఘటనలో స్కూటర్ లిస్టు దర్బార్ భాషకు తీవ్ర గాయాలు కాగ. అలాగే రామాపురం మండలం. కసిరెడ్డి గారి పల్లి పంచాయతీ. కొత్త రోడ్డు నారాయణ పురం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్లు ఢీకొని మాదాసు రామచంద్రయ్య అని వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై కొండా రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. రాయచోటి పట్నానికి చెందిన ఎస్ దర్బార్ భాష టివిఎస్ ఎక్సెల్ స్కూటర్లు రాయచోటి నుంచి రామా పురం వస్తుండగా టోల్గేట్ సమీపానికి రాగానే ముందువైపు ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ సంఘటనలో దర్బార్ భాషకు తీవ్ర గాయాలు అయ్యాయి. అలాగే రామాపురం మండలం గోపగుడిపల్లి పంచాయతీ గొల్లపల్లికు చెందిన మాదాసు రామచంద్రయ్య గువ్వల చెరువు నుంచి టీవీఎస్ ఎక్సెల్‌లో ఇంటికి బయలుదేరి వస్తుండగా మార్గమధ్యమ కొత్త రోడ్డు నారాయణపురం సమీపానికి రాగానే వేను కు వైపు నుంచి రామపురం వైపు వెళ్తున్న స్కూటర్ ఢీకొంది. ఈ సంఘటనలో రామచంద్రయ్యకు తలపై బలమైన రక్త గాయాలు అయ్యాయి. సంఘటన స్థలా నికి ఎస్సై కొండారెడ్డి సిబ్బందితో చేరుకొని గాయపడిన వారిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం దర్బార్ భాషను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా. రామచంద్రయ్యాను కడప రిమ్స్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## కలికిరి మండల రెండవ ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్

కలికిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :



మండల రెండవ ఉపాధ్యక్షునిగా గుట్ట పాళ్యం పంచాయితీ ఎంపిటిసి బి.శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో మండల రెండవ ఉపాధ్యక్షుని ఎన్నిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ వెంకట మునినాయుడు ఆధ్వర్యంలో జరిగింది. దీంతో మండల రెండవ ఉపాధ్యక్షునిగా గుట్టపాళ్యం ఎంపిటిసి శ్రీకాంత్‌ను, పల్లవోలు ఎంపిటిసి రమణప్రతాప్‌రెడ్డి ప్రతి పాదించగా మండల ఎంపిపి నూర్జహాన్ బలపరచడంతో శ్రీకాంత్‌ను మండల రెండవ ఉపాధ్యక్షునిగా ఎంపిక చేస్తూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నియామకపు పత్రాలు అందజేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గంగయ్య, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడవద్దు

### మైనార్టీలకు యువనేత లోకేష్ భరోసా

కలికిరి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పెట్టే అక్రమ కేసులకు మైనార్టీ నాయకులు భయపడవద్దని మైనార్టీలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మైనార్టీ నాయకులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం బంగారుపాళ్యంలో యువగళం పాదయాత్ర చేస్తున్న టిడిపి ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను ఇటీవల జైలునుంచి విడుదల అయిన రొంపిచెర్ల టిడిపి మైనార్టీ నాయకులు టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, పుంగనూరు టిడిపి ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎంఐ హనీఫుల్లా ఆధ్వర్యంలో యువనేత నారాలోకేష్‌ను కలిశారు. కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గం టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి అవినాష్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు ఐటిడిపి అధ్యక్షులు కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు.

## మోహినీ అవతారంలో శ్రీలక్ష్మి జనార్ధనస్వామి

రామసముద్రం, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి జనా ర్ధనస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శుక్రవారం జగన్‌మోహిని అవతారంలో భక్తులకు స్వామివారు దర్శ న మిచ్చారు. స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేషాలంకరణలు నిర్వహించి శ్రీ నారాయణుని అవతారంలో భక్తులకు భ్యాగం కల్పించారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అంద జేసి స్వామి కృపను కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థ సారథి బటర్, కులశేట్ బటర్, భక్తులు పాల్గొన్నారు.

## మామిడి పంటలలో సస్యరక్షణపై శిక్షణ

సిద్దవటం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



మండల పరిధిలోని టక్కోలి, వంతాటిపల్లి, ఎస్.రాజంపేట, జ్యోతి, పొన్న తోట గ్రామాలకు చెందిన మామిడి రైతులకు ఉద్యాన శాఖ ద్వారా మామిడి పంటలలో సస్యరక్షణ చర్యలు మేలైన యాజమాన్య పద్ధతులపై టక్కోలి, వంతాటిపల్లి గ్రామ రైతు భరోసా కేంద్రాలలో శుక్రవారం రైతులకు మామిడి పంటలలో సస్యరక్షణ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పరిశోధన కేంద్రం ఊటుకూరు ప్రధాన శాస్త్రవేత్త డా.సునీల్ కుమార్ పాల్గొని మామిడి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చీడ పీడలు, తెగుళ్లపైన మామిడి పంట రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి మామిడి పంటలలో పూత, పిందె దశలలో ఆశించే వివిధ రకాల తెగుళ్ల చీడ పీడలపై రైతులకు వివరించారు. మామిడి రైతులు ప్రతి ఒక్కరూ మల్టీకే 10 గ్రాములు లీటరు నీటికి రెండు గ్రాములు బోరాన్ రెండు గ్రాముల జింకు సల్ఫేట్ పిచికారి చేస్తే తోట మొత్తం ఒకే సారి వచ్చే అవకాశం ఉందన్నారు. పచ్చి పూత దశలో తేన మాచు పురుగు తామర పురుగులు బూడిద తెగుళ్ల పక్షి కన్ను తెగుళ్ల సోకే అవకాశం ఉందని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఎంఐపీ ఏపీడీ మురళీ మోహన్, ఉద్యానశాఖ అధికారి జయభరత్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రమేష్‌రెడ్డి, ఉద్యాన సహాయకులు శ్రీనాథ్, ప్రేమ సందీప్, రైతులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కొత్తపల్లి పంచాయతీ అమృతనగర్‌లో కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్ యాదవ్, వైసీపీ మండల కన్వీనర్ మార్తల ఓబుల రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి ఎంపీటీసీ డిష్ శీను, వార్డు మెంబర్ లు ముద్దా అరుణకుమారి, హనుమాన్ రెడ్డి. లక్ష్మీనారాయణరెడ్డి. మోష, సుమలత, స్వాతి, అచ్చుకట్ల బీబీచాన్, తిరుపాల్ రెడ్డి, గోపాల్ యాదవ్, తాటి లక్ష్మీదేవి. పంచాయతీ సెక్రెటరీ గురుమోహన్, వైసిపి నాయకులు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాయపరెడ్డి, బండారు సూర్యనారాయణ, కొత్తపల్లి వైసీపీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైభవంగా కాశీనాయన తిరునాళ్ల

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండలంలోని ఎల్లటూరు సమీపంలో శుక్రవారం వైభవంగా కాశీనాయన తిరునాళ్ల జరిగింది. స్వామి వారికి చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ సమీపంలో బండలాగుడు పోటీలు నిర్వహించి విజేత యజమానులకు బహుమతి ప్రదానాన్ని ఆలయ నిర్వాహకులు చేశారు. భజన బృందాలు వారి ఆట పాటలతో భక్తులను ఆకట్టుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## పెన్షనర్ల గెట్ టు గెదర్

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



ఆరోగ్యమే మహాభాగ్యమని పెన్షనర్లు సంతోషంగా ఉండాలని గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించామని 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం పెట్టామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక కళాక్షేత్రంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి పదవీ విరమణ పొందిన 75 సంవత్సరాల పూర్తి చేసుకున్న విశ్రాంతి ఉద్యోగులకు 120 మందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 1982లో డిసెంబరు 15న చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించిన ఫాదర్ ఆఫ్ పెన్సనర్స్ దేని స్మరించు కున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, బాల ఎల్లారెడ్డి సుబ్బరాయుడు, రాధాకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు.

## సిబిఐ విచారణకు ఎమ్మెల్యే రాచమల్లు సిద్ధం : వైసిపి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రసపుత్ర రజిని పై నమోదైన దొంగ నోట్ల కేసులో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి హస్తముందని లేదని నిరూపించుకోవడానికి తానే సిబిఐ విచారణ కోరాలన్న టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సవాల్ ను స్వీకరిస్తూ ఎమ్మెల్యే రాచమల్లు సిబిఐ విచారణకు సిద్ధమని మున్సిపల్ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం చైర్పర్సన్ ఛాంబర్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు పై టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజల విశ్వాసం చూరగొన్న ఎమ్మెల్యే రాచమల్లు పై అసత్య అబద్దాల ఆరోపణలు చేస్తే రాజకీయంగా ప్రవీణ్ ఎదుగుదల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నారు. ప్రవీణ్ చేసిన అన్ని వ్యక్తిగత ఆరోపణలపై ఎమ్మెల్యే రాచమల్లు సిబిఐ విచారణ కోరేందుకు సిద్ధంగా ఉన్నారని అందుకు తగిన విధంగా ఆయన పేరుతో కూడిన లెటర్ ప్యాడ్ పై సిబిఐ ఆఫీసర్ విశాఖపట్నం వారి పేరుతో ఖాళీ లేఖను ప్రవీణ్ కు పంపుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా నీతి నిజాయితీతో అసత్య ఆరోపణలు మానుకొని ప్రజాభిమానం పొందాలని ప్రవీణ్‌కు హితవు పలికారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ పిట్టా బాలాజీ పాల్గొన్నారు.

## కుష్టుపై అవగాహనా కార్యక్రమం

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి వున్న పేషెంట్స్‌ను సమాజములో గౌరవ ప్రదంగా చూడాలని, వారిని శాపగ్రస్తులగా చూడరాదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుష్ఠ వ్యాధి పై నిఅంతం చేయడానికి వైద్య సిబ్బంది అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు. కావున ప్రజలు కుష్ఠ వ్యాధి లక్షణాలు వున్నవారినిగుర్తించి వైద్య సిబ్బందికి తెలపాలని అయన అన్నారు. కుష్ఠ వ్యాధితో పోరాడుదాం.... కుష్ఠ వ్యాధిని గత చరిత్ర గా మార్చేద్దామని, సర్పంచ్ సుధాకర్ అన్నారు. సమాజ ములో స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, కనురెప్పలు మూత పడక పోవటం, చేతుల నుండి వస్తువులు జారిపోవడం, అరచేతులు, అరికళ్ళలో స్పర్శ కోల్పోవడం, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు కల్గి ఉండటం, చేతి కాలి వేళ్ళు వంకర్లు తిరిగి అంగవై కళ్యం కలగడం, ఉంటే వెంటనే వైద్య సిబ్బందికి తెలియ జెయాలనీ కమ్యూనిటీ హెల్త్ అధికారి నిర్మలాదేవి ప్రజలను కోరారు. కుష్ఠ వ్యాధి నిర్మూలన అవగాహనా కార్యక్రమాలు జనవరి 30వ తేది నుండి ఫిబ్రవరి 13వరకు ప్రతి సచివాలయం పరిధిలోని గ్రామాలలో నిర్వహిం చాలని పబ్లిక్ హెల్త్ నర్స్ సుకన్య తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ ఎగ్జి కూటివ్ అధికారి సుబ్బారెడ్డి సి హెచ్ ఓ సుప్రియ, ఒకటవ సచివాలయం ఏ యన్‌యమ్ చామంతి, ప్రజలు పాల్గొన్నారు.

## కుష్టుపై విద్యార్థులకు అవగాహన

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



మండలంలోని మహాదేవపల్లె పంచాయతీలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భార్గవి, ఏయన్‌యమ్ స్వర్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కుష్ఠ వ్యాధి లక్షణాలు స్పర్శ లేని మచ్చలు, ముఖము, చెవులు, ఎద, వీపు మీద వస్తాయన్నారు. అలాగే ముక్కు దూలం అనిగి పోవుట, బుడిపేలు రాగి వర్ణంలో ఉండటం, మచ్చపై వెంట్రుకలు రాలిపోవడం, మచ్చ పాలిపోయి ఉండ డం, ఒకటి నుండి ఐదు మచ్చలు ఉంటే పజిల్ బాసిల్లే, ఐదుకు పైన మచ్చలు ఉంటే మల్టీ బాసిల్లే అని అంటారని వారన్నారు. చికిత్స మొదటి దశలో గుర్తించక పోతే కాళ్లు చేతులు ముడుచుకుపోయి అంగవైకల్యం కలుగుతుందని తెలిపారు. కావున ఈ వ్యాధికి ఎండిటి మందుల ద్వారా వ్యాధిని నయం చేయ వచ్చని వారు తెలిపారు. అనంతర విద్యార్థుల అందరి చేత కుష్టు వ్యాధిని తరిమి కొడదామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, సర్పంచ్ నాగజ్యోతి, ఆశావర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన నాగజ్యోతి(26) శుక్రవారం ఆటో లో వెళ్తూ ప్రమాద వశాత్తు కింద పడి మృతి చెందారు. పోలీసుల వివరాల మేర కు.. కొత్తూరు నుంచి వేంపల్లెకు ఆటోలో ప్రయాణిస్తున్న నాగజ్యోతి ఆటో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో ఆమె ఆటో నుంచి కింద పడి బలమైన గాయాలు తగలడంతో అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. శవ పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు ఏఎస్సై శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనార్టీలపై దాడులు ఖండిస్తున్నాం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ముస్లిం మైనార్టీ సోదరు లపైన జరుగుతున్న దాడు లను ఖండిస్తూ శుక్రవారం తెదేపా జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళగిరిలోని జాతీయ తెదేపా కార్యాలయంలో నిర్వ హించిన ముస్లిం మైనార్టీ సోదరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ పాలనలో మైనార్టీ లపై దాడులు అధికమయ్యాయని వారి పతనం తప్పదన్నారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వీఎస్.అమీర్‌బాబు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలుర వసతి గృహంలో న్యాయ విజ్ఞాన సదస్సు

కడప వైద్యవిభాగం ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహ పూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ పిల్లలు పాల్గొన్నారు.

## ఆసుపత్రుల అప్‌గ్రేడ్‌కు ప్రతిపాదనలు

బి.కొత్తకోట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లాలోని రెండు వైద్య శాలలను స్థాయి పెంపునకు ప్రతిపాదనలు పంపినట్లు డిసిహెచ్చ్ ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన బి.కొత్త కోటలోని ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను అరా తీశారు. మందులు స్టాక్ వివరాలను పరిశీలించారు. ఆసుపత్రి అవరణమ్‌లో శవపరిక్షలు నిమిత్తం మార్చురీ గది ఏర్పాటుకు పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బి.కొత్తకోట ప్రభుత్వ హాస్పత్రిని 30 పడకల నుంచి 50 పడకల ఆస్పత్రిగా అప్గ్రేడ్ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. మదనపల్లి జిల్లా ప్రభుత్వ హాస్పత్రిని 150 పడకల నుంచి 330 పడకలు హాస్పత్రిగా అప్గ్రేడ్ చేయడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఇటీవల వివిధ విడతలలో డాక్టర్లను, స్టాఫ్ నర్సులను రిక్రూట్ చేయడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలోనే జిల్లాలో గల హాస్పెటల్స్‌లో డాక్టర్లును, స్టాఫ్ నర్సులను పూర్తి స్థాయిలో కేటా యించడం జరిగిందన్నారు. 5 ఆసుపత్రుల్లో చిన్నపిల్లల వైద్యుల కొరత ఉందని వారిని కూడా త్వరలోనే నియమించడం జరుగుతుందని ఆయన తెలి పారు. బి.కొత్తకోట ప్రభుత్వ హాస్పెటల్లో 7 మంది డాక్టర్లు, 6 స్టాఫ్ నర్సులు, ఒక హెడ్ నర్సు లు పని చేస్తున్నారని రాత్రింపగల్లు వైద్యులు అందుబాటులో ఉంటారని, రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్యసేవలు పొందాలని కోరారు. సమావేశంలో వైద్యులు సుబ్బరాము, హారీఫ్, సత్యమూర్తి, దుర్గాదేవి, హాస్పత్రి సలహాకమిటి సభ్యుడు నక్కామహేష్ పాల్గొన్నారు.

## నగర పంచాయతీ కార్యాలయంలో ఆడిట్

బి.కొత్తకోట ఫిబ్రవరి 3, ప్రభాతవార్త



బి.కొత్తకోట నగరపంచాయతి కార్యాలయంలో 2021-22 ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి ఆదాయ వ్యయాలపై ఆడిట్ అధికారులు ఆడిట్ నిర్వహిస్తున్నారు. అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ హిమేశ్వర్ ఆధ్వర్యంలో అధికారులు ఆడిట్ నిర్వహిస్తున్నారు. ఆదాయవ్యయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు.

## ఏపీ ఆల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ నూతన కమిటీ నియామకం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



ఏపీ ఆల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం వ్యవస్థాపకులు వైకుంఠ రవి చంద్ర ఆదేశాల మేరకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఆల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ సంఘం రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలుగా కోటిపాటి సుబ్బమ్మకు నియామక పత్రం ఇచ్చి ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి నుంచి ఆల్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కుల, మతాలకతీతంగా ఏపీలోని దళిత, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండాగా సంఘం సభ్యులందరూ కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా ఎంపికైన కొత్తపాటి సుబ్బమ్మకు, మహిళా కమిటీ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమిటీ అధ్యక్షులు సొరకాయల వెంకట స్వామి, అనంతపురం జిల్లా అధ్యక్షులు, పెనుగొండ నాగభూషణం, కడప మహిళా గౌరవాధ్యక్షులు రెహమాత, ప్రొద్దుటూరు మహిళా అధ్యక్షురాలు దస్తగిరమ్మ, దళిత, గిరిజనులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

జిల్లా స్థాయి పురుషుల వాలీబాల్ టోర్నమెంట్‌ను నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో శనివారం నిర్వహించనున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువతను, క్రీడాకారులను ప్రోత్సహించాలన్న సదుద్దేశంతో వివిధ రకాల క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. మరిన్ని వివరాలకు 9398391912 నంబరును సంప్రదించాలని ఆయన కోరారు.

## ఆర్టీసీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



ఆర్టీసీలో 34వ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు, జిల్లా రవాణాశాఖాధికారి మీరా ప్రసాద్ తెలిపారు. కడప జోనల్ కాన్ఫరెన్స్ హాలులో రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమాన్ని ఆర్ఎం గోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో ఆర్టీసీకి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు గ్యారేజీ సిబ్బంది మద్యపానం, ధూమపానం వ్యసనాలకు బానిసలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నియమనిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు తమ వంతు బాధ్యత పాటించాలన్నారు. కడప రీజి నయ్ పరిధిలో 24 మంది డ్రైవర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఈ పి.లక్ష్మీభాస్కర్, డిపో మేనేజర్లు శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి, హరినాథ్, సీఐలు మహేశ్వర్‌రెడ్డి, శ్రీలత, గోవర్ధన్‌రెడ్డి, వివిధ డిపోల అధికారులు, బాబా ఫకృద్దీన్ పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు నీరాజనం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ తలపెట్టిన యువగళం పాద యాత్రకు అడుగడుగునా జనం నీరాజ నాలు పలుకుతున్నారని పొన్నోలు సుమిత్రరెడ్డి, పొన్నోలు రాంప్రసాద్‌రెడ్డి (బుజ్జి) తెలిపారు. ఈ సందర్భంగా వారు ఈ యువగళం పాదయాత్రలో పాల్గొన్నామని సూచించారు. కార్యక్రమంలో పలమనేరు మాజీ ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి, టీడీపీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్నాటి అమర్‌నాథ్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ఆటో.. ఇద్దరికి గాయాలు

సిద్దవటం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

మండల పరిధిలో కడప - చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లి వద్ద కడప రిమ్స్ నుంచి ఆటోలో భాకరాపేట సమీపాన ఉన్న వాసవి కాలేజీకి సంబంధించిన స్టేషనరీ తీసుకొని వెళ్తుండగా శనీశ్వర స్వామి గుడి వద్ద ఉన్న స్పీడ్ బ్రేకర్ల వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని సిద్దవటం పోలీసు సిబ్బంది 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించారు.

## 6న చలో కలెక్టరేట్ : సిపిఐ

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి ప్రభాతవార్త

బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల పట్టణంలో ఎస్టీయూ భవనం నందు సిపిఐ బద్వేల్ ఏరియా జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, బషీరునిసాలు హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి జకరయ్య, ఏరియా సహాయ కార్యదర్శిలు, పిడుగు మస్తాన్, చంద్రమోహన్ రాజు, కార్యవర్గ సభ్యులు బాల ఓబయ్య, సుబ్బారెడ్డి, కేశవ, పివి రమణ,ఫిరోజ్, ఇమ్మానియేలు, జివిఎల్. నరసింహ, సంజీవ్, జకొబ్, పెంచలయ్య, విజయమ్మ పాల్గొన్నారు.

# పిల్లలకు భోజనం పెట్టే విషయంలో రాజీపడేదే లేదు

ఎవరి ఒత్తిళ్ళకు తలొగ్గం : ముఖ్యమంత్రి ఆదేశాలే శిరోధార్యం

– ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ విజయప్రతాప్ రెడ్డి

బద్వేలు, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :



జగన్‌మోహన్ రెడ్డి పిల్లలకు, గర్భిణీలకు పంపిణీ చేసే పౌష్ఠికాహారంలో రాజీపడే ప్రసక్తే లేదని ఫుడ్ కమీషన్ ఛైర్మెన్ విజయప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, చౌక దుణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడిన అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫుడ్ కమీషన్ ఛైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టాక ఎంఎల్ఎస్ పాయింట్, చౌక దుకాణాలు, మధ్యాహ్న భోజనం, అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న అవినీతిని అరికడుతున్నామన్నారు. పిల్లలకు అందించే పౌష్ఠికాహారంలో కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని, రాష్ట్రం అంతా ఇదే తంతు జరుగుతుందని, ఇప్పటికి అనేక జిల్లాల పర్యటనలో ప్రతిఒక్కరికీ హెచ్చరికలు జారీ చేశామన్నారు. పౌష్ఠికాహారం అందించే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ఏ ఒత్తిళ్ళకు తలొగ్గకుండా పౌష్ఠికాహారం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలతో పని చేస్తున్నాము తప్ప ఏ ఒక్కరికి తలొగ్గి పని చేయాల్సిన అవసరం లేదని, ఈ విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని, ఎన్నో ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమిస్తూ ఇచ్చిన కర్తవ్యాన్ని తూచా తప్పకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా ప్రయత్నిస్తున్నామన్నారు. పిల్లలకు అందించే బియ్యం చాలా నాణ్యమైనవి అందుతున్నాయని, వాటి ద్వారా వారికి కూడా పౌష్ఠికాహారం అందుతుందన్నారు. ఒకప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసి వసతిగృహాలు ఎంత అధ్వాన్నంగా ఉన్నాయో నేడు చికెన్, కోడిగుడ్లు లాంటి పౌష్ఠికాహారం అందిస్తున్నామన్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు కూడా నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నామన్నారు. బద్వేలు చెన్నకేశంపల్లెలో చౌక దుకాణాన్ని పరిశీలించగా బియ్యం అదనంగా ఉన్నాయని, వారిపై చర్యలు తీసుకునేందుకు ఆదేశాలు ఇచ్చామన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించగా అక్కడ కూడా పౌష్ఠికాహారం అందడంలో కొన్ని అవకతవకలు ఉన్నాయని, సరి చేసుకోవాలని హెచ్చరించామన్నారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని పిల్లలకు అందిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. పిల్లలతో మాట్లాడడం జరిగిందని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే సమాచారం అందిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. వీరి వెంట తహసీల్దారు మధుసూదన్ రెడ్డి, డిఇవో సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, విజయకుమార్ రెడ్డి, సత్యానంద రెడ్డి, శ్రీనివాసులు తదితర ఉపాధ్యాయులు ఉన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఫుడ్ కమీషన్ ఛైర్మెన్‌ను సన్మానించారు.

# రైతులు రబీలో పంట నమోదు చేసుకోండి

దువ్వూరు, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:




మండల పరిధిలోని రైతులు రబీ సీజన్‌లో సాగు చేసిన పంటల వివరాలను రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్‌బీకేలో రైతులతో మాట్లాడుతూ కేవలం కొంత మంది రైతులు మాత్రమే పంట నమోదు చేసుకుంటున్నారని పంట వేసిన రైతులందరూ నమోదు చేసుకోవాలన్నారు. రబీ సీజన్‌లో వరి, కొర్ర, వేరుశనగ, మినుము, మొక్కజొన్న పంటలు సాగు చేశారని సాగు చేసిన రైతులందరూ ఈనెల 15వ తేదీ లోగా పంట నమోదు చేసుకోవాలన్నారు. అలాగే పంట నమోదు చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగితే నష్ట పరిహారం, పంటల బీమా వస్తుందన్నారు. అలాగే తాము పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకుంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకుంటుందన్నారు. ఈ ఏడాది రబీ సీజన్‌లో పంట నమోదుకు 0 వడ్డీ పథకానికి అనుసంధానం చేశారని, 0 వడ్డీ రావాలంటే ఈ పంట నమోదు తప్పనిసరన్నారు. రైతులందరూ పంట నమోదు చేసుకొని వేలి ముద్రలు కూడా వేయాలన్నారు. మండలంలో యూరియా కొరత లేదని, 135 టన్నులు ప్రైవేటు డీలర్ల వద్ద ఉందని, 15 టన్నులు ఆర్‌బీకేలో నిల్వలున్నాయని రైతులు అవసరమైన చోట ప్రభుత్వ ధర చెల్లించి కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వీఏవో చరణ్, రైతులు పాల్గొన్నారు.

# ఇచ్చిన పథకాలతో ప్రజల్లో సంతోషాలు

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రజల కోసం ఇచ్చిన పథకాలతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని శెట్టిగుంట–2 గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే గ్రామంలోని ఏ ఇంటికి వెళ్లినా సంతోషాలతో స్వాగతాలు పలుకుతున్నారని, సంక్షేమం, అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన కానుకలు అని ఆయన అన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలను ప్రజలు చూసి ఉంటారని, అయితే ఇచ్చిన మాటకు కట్టుబడి పథకాలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ఒక్కరికే సాధ్యమవుతుందని అన్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ఆనందంతో వారి వారి ఖాతాల్లో లక్షలాది రూపాయలు జమ అవుతున్నాయని వారు సంతోషంతో పోయిన ప్రజాప్రతినిధులకు చక్కటి ఆనందంతో చెబుతున్నారని అన్నారు. భవిష్యత్తులో అభివృద్ధి పథకాలతోనే మరలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో ఏ పంచాయతిలోకి వెళ్లినా అభివృద్ధి అనేది వారి నోటితోనే సంతోషంగా ఉచ్చరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెం కోట రత్నమ్మ, సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి, ఎంపిటిసి షఫీ, సుధాకర్‌రాజు, మార్కెట్ కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, సుదర్శన్‌రాజు, అంబటి మురళి, దొంతిరెడ్డి రాజారెడ్డి, రమణారెడ్డి, ఆనాల చెంగల్‌రెడ్డి, మునిపెంచల్‌రెడ్డి, బత్యాల నందగోపాల్, నారాయణరెడ్డి, మల్లు రెడ్డయ్యరెడ్డి, పత్తి నరసింహులు, మనోహర్, మహేష్, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరుదాన్యాల సాగును ప్రోత్సహించాలి

చిన్నమండెం.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా రైతు లను చిరుదాన్యాల సాగు వైపు ప్రోత్స హించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని కొత్తపల్లి ఆర్బికేలో వ్యవసాయ సలహా మండలి సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులను చిరుదాన్యాల సాగు చేసే విధంగా ప్రోత్స హించాలని సూచించారు. అలాగే పిఎం కిసాన్ ఈకేవైసి చేసుకోని వారు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఎన్పిసిఐకు ఆధార్‌లింక్ తప్పనిసరన్నారు.కార్యమ్రకంలో మండల వ్యవసాయాధికారి గీత, సర్పంచ్ అంజలి, విఏఏ శివాంజనేయులు, సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

# దుద్యాల వడ్డేపల్లిను సందర్శించిన డిఎంవో వేణుగోపాల్

సంబేపల్లి. ఫిబ్రవరి 03 ప్రభాతవార్త



మండల పరిధిలోనే దుద్యాల గ్రామం వడ్డెపల్లెలో శుక్రవారం డిస్టిక్ మలేరియా ఆఫీసర్ వేణుగోపాల్ పర్యవేక్షించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వడ్డెపల్లికి చెందిన ఓ మహిళకు జ్వరం బారిన పడే కడప రిమ్స్ వెళ్లడంతో అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహంచగా అక్కడ వైద్యులు డెంగ్యూ జ్వరముగా నిర్ధారించినట్లు ఆయన తెలిపారు. ఆయన గ్రామంలోనే వీధులలో నివాస పరిసర ప్రాంతాలలో ఆయన స్థానిక ప్రభుత్వ వైద్య బృందంతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి తొట్లలో డ్రమ్ములలో నిలువ ఉన్న నీటిని పరిశీలించి లార్వా సర్వే నిర్వహించారు. అనంతరం వడ్డెపల్లిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వాడే దోమలు బారి నుంచి రక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి సబ్ యూనిట్ అధికారి జయచంద్ర, సిహెచ్‌వో రాణి, సూపర్‌వైజర్ సదాశివరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్, ఏఎన్ఎం పార్వతమ్మ, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# మార్చిలోపు వందరోజులు పూర్తి చేయండి : ఏపిడి

రామాపురం.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కూలీలు మార్చి చివరిలోపు 100 రోజులు పని దినాలు పూర్తి చేయాలని ఏపిడి రెడ్డెప్ప నాయుడు అన్నారు. మండలంలోని కసిరెడ్డిగారిపల్లి, బండపల్లి, సుద్దమళ్ల, గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పనులు చేసే ముందు పని పూర్తయిన తర్వాత తప్పనిసరిగా పోటోలు తీసుకోవాలని లేని పక్షంలో కూలి డబ్బులు రావన్నారు. రోజు కూలీ 257 రూపాయలు వచ్చే విధంగా పనులు చేయాలని కూలీలకు సూచించారు. బండపల్లిలో గ్రామంలో చెక్ డ్యాంలో పూడిక తీత పనులను ఆయన పర్యవేక్షించారు. పనులకు కావాలసిన వారు ఆయా గ్రామాలలోని ఫీల్డ్ సిబ్బందిని సంప్రదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో సురేంద్రనాద్‌రెడ్డి, ఈసి శ్రీకాంత్‌రెడ్డి, టిఏలు బాబు, నాగేశ్వరరెడ్డి, ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప-రాయచోటి-బెంగళూరు రైలుమార్గం వద్దనడం గర్హనీయం

వేంపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి నిరోధకుడు అని, కడప–రాయచోటి–బెంగళూరు రైలు మార్గం వద్దనడం గర్హనీయమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2008–09 రైల్వే బడ్జెట్‌లో 268కి.మీల. పొడవుతో కడప–పెండ్లిమర్రి–లక్కిరెడ్డి పల్లె–రాయచోటి–మదనపల్లె మీదుగా బెంగళూరుకు బ్రాడ్‌గేజ్ రైల్వే లైను మంజూరు చేసిందన్నారు. కడప నుండి పెండ్లిమర్రి వరకు 21.30కిలోమీటర్ల దూరం రూ.351కోట్లు ఖరు చేసి రైల్వేలైను పూర్తయిందన్నారు. దురదృష్టవశాత్తు జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర వాటా నిధులు ఇవ్వని కారణంగా రైల్వేశాఖ పనులు నిలిపివేసిందన్నారు. అంతటితో ఆగక ఈ ప్రాజెక్టు వద్దు.. దీనికి బదులుగా ముద్దనూరు–పులివెందుల–ముదిగుబ్బ రైల్వేలైనును మంజూరు చేయాలని ముఖ్యమంత్రి జగన్ కేంద్రానికి లేఖ రాయడం, ఆ లేఖను సీఎం తరపున ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కేంద్రమంత్రికి ఇచ్చారన్నారు. కానీ ఇప్పటికే మంజూరైన, కొంతమేర నిర్మాణం పూర్తయిన రైల్వేలేనును వద్దని, మరొక రైల్వే లైను అడగడం సమంజసంగా లేదన్నారు. పాత రైల్వేలైను పనులకు సంబంధించి రాష్ట్ర వాటా నిధులను ఇచ్చి త్వరితగతిన పూర్తి చేయించాలని కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు. గండి వీరాంజనేయస్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు కన్నయ్య ఆచార్యులు వృద్ధాప్యంతో మృతిచెందడం పట్ల తులసిరెడ్డి శ్రద్ధాంజలి ఘటించారు.

# విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ప్రిన్సిపల్ మౌనిక

నందలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాల, కళాశాల నందు విద్యార్థినుల ఆరోగ్య, వైద్య, మౌళిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మౌనిక శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2022 నవంబరు నెలలో కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని, నాటి నుండి పాఠశాలలో నిత్యం ఇక్కడే ఉంటూ విద్యార్థినులతో కలిసి వారి పరిస్థితులను గమనిస్తూ వారికి అన్ని విధాలుగా తోడుగా ఉండడం జరుగుతుందని, గత కొద్దిరోజులుగా పాఠశాలలో వాతావరణం మార్పు వల్ల కొంతమంది విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తాయని, కళాశాలలోనే మెడికల్‌క్యాంపు ఏర్పాటు చేసి విద్యార్థినులకు రక్తపరీక్షలు చేసి తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారిని వారి తల్లిదండ్రులకు సమాచారం అందజేసి వారి స్వస్థలానికి పంపామని అన్నారు. అనారోగ్య సమస్యల వల్ల ఇంటికి వెళ్లిన విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఫోన్‌చేసి వారి పరిస్థితులు వాకబు చేస్తున్నామని, ఎటువంటి తారతమ్యం లేకుండా ప్రతి విద్యార్థిని మా సొంత పిల్లల్లా చూసుకుంటున్నామన్నారు. చిన్నపాటి ఆరోగ్య సమస్యలు ఉంటే వారికి ప్రత్యేక రూములు కేటాయించి వైద్య పరీక్షలు చేయిస్తున్నామని ఆమె తెలియజేశారు. మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామన్నారు. పాఠశాల, కళాశాలలో జరిగే విషయాలన్ని మేము మా పై అధికారులకు మాచారం చేరవేస్తున్నామని, వారి ఆదేశాల మేరకు మేము ఇక్కడ పని చేస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు సునీత, అపర్ణ, బ్రమరాంబ, రాజేశ్వరి, స్టాఫ్‌నర్సు కోటేశ్వరమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేలి పిహెచ్‌సిని డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

సిబ్బంది పనితీరుపై సంతృప్తి

చిట్వేలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య శుక్రవారం చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆసుపత్రిలోని రికార్డులు, రిపోర్టులను పరిశీలించారు. సిబ్బంది పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు.ఆసుపత్రి పరిధిలో కాన్పుల సంఖ్య పెంచాలని, ఆసుపత్రికి వచ్చేవారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అన్సారీ, డాక్టర్ సల్మా, ఆరోగ్య అధికారి విజయ్, సిహెచ్‌ఓ నీరజ, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా వాసవీ మాతాకు విశేష పూజలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :30,31



పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారిశాలలో శుక్రవారం ఆలయ అర్చకులు అన్నదానం సుబ్రమణ్యం మంత్రోచ్చరణల మధ్య వాసవీ అమ్మవారికి వివిధ రకాల విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలువురు భక్తులు భక్తి శ్రద్ధలతో వాసవీ మాతాను దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం సాయంత్రం అమ్మవారి గుడి ఉత్సవ కార్యక్రమాన్ని పలువురు భక్తుల మధ్య నిర్వహించారు. భక్తాదులందరికీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజాతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**కనక దుర్గమ్మ అమ్మవారికి విశేష పూజలు :**

పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన కనక దుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు, సబ్ జైల్ సూపరింటెండెంట్, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, దరిశి సుబ్బరాజా, వడ్లపూటి నాగభూషణంతో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజామునే వివిధ రకాల ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



పులివెందుల పురపాలిక పరిధిలోని ఆయా వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్‌లు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం వార్డు అమెనిటీ సెక్రెటరీలతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజినీరుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుభాష్ చంద్రబోస్‌తో మాట్లాడారు. పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పాదయాత్ర అడ్డుకోవడం సిగ్గుచేటు

టిడిపి నేత జగన్‌రాజు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటు అని రాజంపేట నియోజకవర్గ పార్టీ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. బంగారుపాళెం వద్ద పాదయాత్ర చేస్తుండగా అడ్డుకొని ఇబ్బందులు సృష్టించడం ఏమాత్రం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజాస్వామ్యహితంగా ప్రజల్లోకి వెళుతుంటే అడ్డుకోవడం జగన్‌సర్కార్‌కే చెల్లుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులను అడ్డుకొనేందుకు జగన్‌రెడ్డి ప్రత్యేక రాజ్యాంగాన్ని తయారు చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ రాష్ట్రంలోను ఇలాంటి దారుణ పరిస్థితులు లేవన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు అన్నారు. ఇలాగైతే తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు సిఎంగా ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి తిరిగేవారా అని ప్రశ్నించారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు బాధ్యతలు విస్మరించి విద్యుత్తు అంతరాయం కలిగించి పాదయాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా బాహుళ్యంలోకి వెళ్లే ప్రతిపక్ష నేతలను అడ్డగించడం ఏమాత్రం సరికాదన్నారు. ఇలాగైతే భవిష్యత్తులో జగన్ కూడ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# విద్యార్థి దశ నుండే గుర్తింపు పొందాలి

వేంపల్లె, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



విద్యార్థి దశ నుండే తగిన గుర్తింపు పొందాలని ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం, శేషమ్మ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో 75వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథులుగా ఏపీఐఐసి డైరెక్టరు కె.చంద్ర ఓబుళరెడ్డి, మండల అధ్యక్షురాలు లక్ష్మిగాయత్రి, సర్పంచి రాచనేని శ్రీనివాసులు హాజరయ్యారు. పాఠశాల స్థలదాత తలిశెట్టి సుబ్రహ్మణ్యం విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అన్నారు. స్థలదాత వారసులు సృజన్‌కుమార్, కృష్ణనందన్, శిల్పికలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే బాలికల ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కోసం సర్పంచి రాచనేని శ్రీనివాసులు రూ.20వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయకుమారి, రిటైర్డ్ హెచ్ఎం వెంకటేశం శెట్టి, ఎంపీటీసీ భాతి, పాఠశాల ఛైర్మన్ గురుప్రసాద్, నాయకులు ఆదినారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైల్వే సమస్యలపై మేము సైతం అంటూ మహిళలు

నందలూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని అరవపల్లె జిల్లా పరిషత్ క్రీడా మైదానం నందు ఏర్పాటు చేసిన ఐకెపిఎస్ ఆధ్వర్యంలో రైల్వే సమస్యలపై సంతకాల సేకరణ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రౌండ్ యూత్ అధ్యక్షుడు పల్లె గ్రీష్మంత్‌రెడ్డి మాట్లాడుతూ నందలూరు మండలంలో రైళ్ల సమస్యలపై నాయకులు పట్టించుకోకుండా ప్రజలు ఏకతాటిపైకి రావడం అందులోను మహిళలు ముందుకు వచ్చి సంతకాల సేకరణలో పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. సమస్య తీవ్రత ఎంత ఉన్నదని, దీనిని బట్టి నాయకులు, అధికారులకు తెలిసేలా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ సంతకాల సేకరణ కార్యక్రమం అని, ఇందులో భారీగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సంపూర్ణ మద్దతు తెలపడం అభినందనీయమన్నారు. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ముంబై ఎక్స్‌ప్రెస్ రైళ్లను నందలూరులో స్టాపింగ్ చేయాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిరవధికంగా ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరించడం జరుగుతుందని, మండలంలో ఉన్న ప్రజల భావాల్ని సంతకాల రూపంలో కేంద్రంలో ఉన్న రైల్వేశాఖ మంత్రికి తెలిపేలా జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముమ్మడిశెట్టి సుధాకర్, అభిషేక్, శంకర్, పెంచలయ్య, సాయి, శాంతకుమార్, రాము, ఫరీద్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాలకు పూర్వ వైభవం

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చొరవ, తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో పలు పురాతన ప్రముఖ పుణ్యక్షేత్రాలకు పూర్వ వైభవం సంతరించుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం మండలం అహోబిళాపురం గ్రామ పరిధిలో తితిదే నిధులతో పునర్నిర్మించిన భానుకోట క్షేత్ర ఆలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా కలెక్టరు విజయరామరాజు, ఎస్పీ అన్బురాజన్, టిటిడీ జేఈవో వీరబ్రహ్మం, దేవాదా యశాఖ కమీషనరు హరిజవహర్‌లాల్ నాయక్, కడప నగర కమీషనరు సూర్య సాయి ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టరు రాహుల్‌మీనాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన సీఎస్‌కు, తదితరులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్ఛారణల నడుమ స్వాగతం పలికారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతిష్ఠ చేసిన ప్రధాన గోపురంపైన కలశాలను ఉంచారు. అక్కడ నుండి సీఎస్ బయలుదేరి హిమకుంట్ల గ్రామంలోని ఆయన సోదరి నివాసానికి వెళ్లారు. అక్కడ నుండి బయలుదేరి చవ్వారిపల్లెలోని రామాల యాన్ని దర్శించుకున్నారు. అనంతరం తన తల్లిదండ్రుల సమాధులను దర్శించి అక్కడే స్థానికంగా ఉన్న వారి నుండి వినతులు స్వీకరించారు. అనంతరం ముద్ద నూరులోని జడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు వెంకటేశులు, శ్రీనివాసులు, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి దేవాదాయ శాఖ సహాయ కమీషనరు శంకరబాలాజి, ఆలయ ఈవో విశ్వనాథ్‌రెడ్డి, డీఎంహెచ్‌వో నాగరాజు, గ్రామ సర్పంచి మహేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# క్యూస్పైడర్ సంస్థకు ఎంపికైన శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

రాయచోటి.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 11 మంది విద్యార్థులు క్యూస్పైడర్ సంస్థ, ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డా.యం.సుధాకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి 9 మంది ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం నుంచి ఇద్దరు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి 4 లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవసరమగు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులును నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజి, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# విలేకరిపై కాల్పులు జరిపిన వారిని కఠినంగా శిక్షించాలి

రాయచోటి.ఫిబ్రవరి03 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ వాసి పీలేరులో 10టివి ఛానెల్ నందు పని చేస్తున్న పర్వతరెడ్డిపై కాల్పులు జరిపిన వారిని శిక్షించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు అన్నమయ్య జిల్లా మీడియా సభ్యులు వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో మీడియా ప్రతినిధులపై ఎటువంటి అఘాయిత్యాలుకు పాల్పడకుండా చట్టాలు అమలు చేయాలని ఎస్పిని కోరారు. గతనెల 31వ తేదీ సాయంత్రం చిత్తూరు రింగ్ రోడ్డులో టీ తాగి నివాసానికి వస్తుండగా చెక్‌పోస్ట్ శివాలయం సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. పర్వతరెడ్డి ఎడమ వీపు నుంచి బుల్లెట్ వెళ్లింది. దీంతో గాయపడిన పర్వతరెడ్డిని వేలూరు సిఎంసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవిజయదుర్గాదేవి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు

కడప వైద్య విభాగం, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:

సర్వలోకాలను పాలించి సంరక్షించి విజయాలను చేకూర్చే తల్లి శ్రీ విజయ దుర్గాదేవి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురారోపణం, బ్రహ్మోత్సవ పూర్వాంగ కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం దీక్షాస్నపనం, యాగశాల ప్రవేశం లఘువాస్తుపూజ, హోమం నిర్వహించడం జరుగుతుంది. బ్రహ్మోత్సవాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారికరుణకు పాత్రులై తరించాలని కోరుతున్నామన్నారు.

# వాలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)



పుస్తకంలోని ప్రశ్నలను చదివి వారి సమాధానాలను స్లిప్‌లో టిక్ చేయాలని, ఇంటి వారి పేరు, వారి ఫోన్ నెంబర్‌ను స్లిప్‌పైన వ్రాయాలన్నారు. ప్రశ్నలకు ఇంటి వారి సమాధానం అవును అయితే స్లిప్‌లోని కుడి భాగాన్ని చింపి వారికి ఇచ్చి 8296082960 నెంబర్‌కు మిస్ కాల్ ఇచ్చి జగనన్నకు మద్దతు తెలపాలన్నారు. ఇంటి వారి అనుమతితో ఫోన్ వెనుక మొబైల్ స్టిక్కర్‌ను తలుపు బయట డోర్ స్టిక్కర్‌కు అంటించాలన్నారు. ఇంటి వారికి సమయం ఇచ్చినందుకు వారిని గౌరవించాలని, మీ వద్ద నింపి వున్న స్లిప్‌లను భద్రపరిచి జేసిఎస్ మండల ఇన్‌ఛార్జ్‌లకు అందజేయాలన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లతో కలిసి క్లస్టర్‌లో ఉన్న ప్రతి ఇంటికి ఈ ప్రచారాన్ని కొనసాగించి మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పార్టీని బలపరచాలన్నారు. ప్రతి వాలంటీరు బాధ్యతగా తమకు కేటాయించిన 50 గృహాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతగా వారికి ప్రభుత్వ పథకాలు వచ్చే విధంగా కృషి చేయడం పట్ల పార్టీ బలోపేతానికి కృషి చేసినవారవుతారన్నారు. గృహ సారథులకు ఇచ్చే ప్రతి కిట్‌లో 200 ఇళ్లకు సరిపడే సామాగ్రి ఉంటుందని, వీరు గృహ సారథుల వద్దకు వెళ్ళేటపుడు బ్యాడ్జీలు ధరించి వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు రాగిమాను ప్రతాప్ కుమార్, బంగారు శీనయ్య, అనిల్ కుమార్ రాజు, గానుగపెంట రమేష్ బాబు, పుత్తా శ్రీరాములు, బిజ్జం రమణ, పంగా చెన్నకృష్ణారెడ్డి, వాకమళ్ళ నారాయణ రెడ్డి, మడకల రఘురామిరెడ్డి, తోటా నాగేశ్వరరావు, డీలర్ బుజ్జి, మహ్మద్ హసాన్, షరీఫ్, సింగసాని రాజేష్, చాపాటి సాయి, కౌన్సిలర్ చెన్నయ్య, ఆవుల శ్రీనివాసులు, కరిముల్లా, మాలే రామచంద్రారెడ్డి, గొడుగునూరు ప్రతాప్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బ్రహ్మయ్య, ప్రసాద్‌తో పాటు పలువురు సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్లు, గృహ సారథులతో పాటు పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.